



# విజయభాను






విశాఖపట్నం, గురువారం 15-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 153 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తొలిసారి ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష

- నిర్వహణ కేంద్రాల కేటాయింపుల్లో పొరపాట్లు
- మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి
- బాధ్యతలను దక్కించుకున్న ప్రైవేటు సంస్థపై ఫిర్యాదులు
- నేడు మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం

అమరావతి : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహణ కేంద్రాల కేటాయింపుల్లో పొరపాట్లు చోటుచేసుకోవడంపై రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఏ జిల్లా నుంచి అభ్యర్థి దరఖాస్తు చేస్తే- ఆ జిల్లా కాకుండా ఒక మూల నుంచి మరో మూలకు విసిరేయడం ఏమిటని గట్టిగా నిలదీశారు. పరీక్ష కేంద్రాలను మార్చుకునేందుకు అంతర్రాష్ట్ర విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించినా రాష్ట్రంలోనే దూర ప్రాంతాలకు వేసిన వారి గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తొలిసారి ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష నిర్వహిస్తున్నందున ఏ చిన్నపాటి పొరపాటుకు తావివ్వొద్దని పదేపదే చెబుతున్నా అలసత్వం కనబరుస్తుండడం సరికాదని హెచ్చరించారు.

ఇతర అంశాలపై గురువారం విజయవాడలో మంత్రి గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరపాలని నిర్ణయించారు. ఈనెల 21 నుంచి మార్చి మూడో తేదీ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్‌కు సంబంధించి ఇబ్బందులు తొలగిపోయాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హాల్‌టిక్కెట్లలో తప్పిదాలపై అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వస్తోన్న విషయాన్ని మంత్రి గంటా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులో ఇష్టారాజ్యంగా తరువాయి 2లో

## సుష్మాస్వరాజ్ ఒక విశిష్ట నాయకురాలు

పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మోది




న్యూఢిల్లీ: కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ఒక విశిష్ట నాయకురాలని ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఒక గొప్ప నేతగా తనను తాను సుష్మ మలచుకున్నారని కొనియాడారు. బుధవారంనాడు సుష్మాస్వరాజ్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సుష్మాస్వరాజ్‌జీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆమె ఒక విశిష్ట నాయకురాలిగా తనను తాను తీర్చుదిద్దుకున్నారు. విదేశాంగ తరువాయి 2లో

# డ్రోన్ల పర్యవేక్షణలో అమరావతి పనులు

- డ్రోన్లతో తీసిన చిత్రాలను 15రోజులకు ఒకసారి చూపించాలి
- ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైతే ఉపేక్షించేది లేదు

అమరావతి : నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను డ్రోన్లతో పర్యవేక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. డ్రోన్లతో తీసిన చిత్రాలను తనకు ప్రతి 15 రోజులకు ఒకసారి చూపించాలన్నారు. పనుల్లో వేగం పెంచాలని, చేపట్టిన ప్రతి పని నిర్ణిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా నిర్మాణ సంస్థలను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. గృహనిర్మాణం, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడంలో ఎవరైనా విఫలమైతే ఉపేక్షించబోనని స్పష్టంచేశారు. సచివాలయంలో సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులు, సర్వీస్ ప్రొవైడర్లతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. చేపట్టిన పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే పెట్టుబడిదారులు ముందుకు వస్తారని అన్నారు. పనులకు సంబంధించిన యంత్ర సామాగ్రి, మెటీరియల్ విషయంలో ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు తెలియ జేయాలని చెప్పారు. పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ), అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీఏ) అధికారులు పాల్గొన్నారు.



## ఏవోబీలో ముమ్మరంగా కూంబింగ్



విశాఖపట్నం: ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మావోయిస్టుల కోసం పోలీసు కూంబింగ్ విస్తృతమైంది. ఏజెన్సీ వ్యాప్తంగా పోలీసులు హెలికాప్టర్లతో రెక్కీ నిర్వహిస్తున్నారు. ఇటీవల మావోయిస్టుల దాడుల నేపథ్యంలో పోలీసులు గాలింపు చర్యలు విస్తృతం చేశారు. కూంబింగ్ ప్రాంతాలకు హెలికాప్టర్ల ద్వారా బలగాలను చేరవేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని పాములగెడ్డ, టిక్కరపాడు ప్రాంతాల్లో కూంబింగ్ తరువాయి 2లో

## ఆ నిర్ణయంతో చంద్రబాబు మైండ్ బ్లాంక్ అయింది

హైదరాబాద్: ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తోంది తమ పార్టీనే అని వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. తెలుగువారి పౌరుషాన్ని తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ఎంపీల రాజీనామా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వైసీపీ నిర్ణయంతో చంద్రబాబు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం పోర్టు రావాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ అంశాలను ప్రధానంగా చేసుకొనే పోరాటం సాగిస్తామన్నారు.

## రాజీనామాలు చేసేందుకేనా ప్రజలు గెలిపించింది?

- జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎం.పి. హరిబాబు



విశాఖపట్నం: ప్రత్యేక హోదా ఇవ్వకపోతే తమ ఎంపీలు రాజీనామా చేస్తారని ప్రతిపక్ష వైకాపా పార్టీ అధినేత జగన్ చేసిన వాఖ్యలపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు ఘాటుగా స్పందించారు. ఐదు సంవత్సరాలు పాలించమని ప్రజలు ఓట్లేస్తే ముందే ఎందుకు రాజీనామా చేస్తామంటున్నారో సమాధానం ఇవ్వాలని తరువాయి 2లో

## గనుల రంగానికి అధిక ప్రాధాన్యత

- దక్షిణ భారతదేశంలోనే తెలంగాణలో బొగ్గు గనులు ఎక్కువ
- 500 మందికి పైగా ప్రతినిధులు హాజరు
- గనుల్లో కార్మికుల రక్షణకు కొత్త టెక్నాలజీ
- అంతర్జాతీయ మైనింగ్ టుడే సదస్సులో మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : దక్షిణ భారతదేశంలోనే తెలంగాణలో బొగ్గు గనులు ఎక్కువగా ఉన్నాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గనుల రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని కేటీఆర్ అన్నారు. హెచ్ఐసీసీలో అంతర్జాతీయ మైనింగ్ టుడే సదస్సుకు గవర్నర్ నరసింహన్, తరువాయి 2లో

## కేంద్ర మాజీ మంత్రి బుల్లిరామయ్య కన్నుమూత



తణుకు: కేంద్ర మాజీ మంత్రి, ఆంధ్రా షుగర్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ బోళ్ల బుల్లి రామయ్య(92) పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలోని స్వగృహంలో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుల్లిరామయ్య 1926, జులై 9న తూర్పు గోదావరి జిల్లా తాటిపాక గ్రామంలో జన్మించారు. ఆయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. 1953 సంవత్సరంలో ఆంధ్రా షుగర్స్ లో చేరిన ఆయన వివిధ హోదాలలో పనిచేసి ఛైర్మన్, మేనేజింగు డైరక్టరు స్థాయికి ఎదిగారు. ఆంధ్రా షుగర్స్ కర్మాగారంలో ఆరువందల టన్నుల గానుగాట స్థాయి నుంచి ఆరువేల టన్నుల గానుగాట స్థాయికి సాంకేతికంగా అభివృద్ధిపరచటంలో కీలకపాత్ర వహించారు. 1984లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ రంగప్రవేశం చేశారు. రాజకీయాల్లో ప్రవేశించిన వెంటనే 1984లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా పోటీచేసి గెలు పొందారు. 1984, తరువాయి 2లో

## విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాల్సిందే

శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం: విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాల్సిం దేనని శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్‌నాయుడు పునరుద్ఘాటించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రైల్వే సమస్యలపై భాష తెలియని ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైల్వే జోన్ ఆవశ్యకతపై ప్రధాని, రైల్వే మంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 4 రైల్వే డివిజన్లను కలుపుకుని కొత్త రైల్వే జోన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుర్దా డివిజన్‌లోని ఆంధ్రప్రదేశ్‌కు తరువాయి 2లో






# ఎందుకీ జగన్నాటకం..

- కేసుల నుంచి బయటపడటానికా?
- జగన్ పాదయాత్రకు స్పందన కరవు
- ప్రజల దృష్టిని మరల్చటానికే రాజీనామా డ్రామాలు
- నవరత్నాలు ఆచరణ మోసపూరితం
- సైకోలా మారి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవద్దు
- వైకాపా ఎంపీల రాజీనామాపై తీవ్రంగా ధ్వజమెత్తిన మంత్రి గంటా



విశాఖపట్నం : ప్రత్యేక హోదాపై తమ ఎంపీల పోరాటం పార్లమెంటులో ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుందని, కేంద్రం నుంచి అప్పటి వరకు ఎలాంటి హామీ రాకపోతే వారంతా రాజీనామా చేస్తారని వైసీపీ అధినేత జగన్ మంగళవారం ప్రకటించిన విషయం తెలిసిందే. జగన్ ప్రకటనపై అధికార తెలుగుదేశం విమర్శలు ఎక్కుపెడుతోంది. తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం మీడియాతో మాట్లాడుతూ... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందని వైసీపీ నేతలు చంకలు గుద్దారని వ్యాఖ్యానించారు. తన ఎంపీలతో రాజీనా మాలు చేయిస్తానని జగన్ అనేకసార్లు ప్రకటించారని, పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన లేకపోవడంతోనే రాజీనామా డ్రామాను జగన్ తెరపైకి తీసుకొచ్చి నట్లున్నారని ఎద్దేవా చేశారు.ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ నాటకానికి తరువాయి 2లో


# సినిమా ప్రపంచానికి పరిచయం చేసింది రాంగోపాలవర్మ

## టాలీవుడ్, బాలివుడ్ మ్యూజిక్ కంపోజర్ రవిశంకర్



అనకాపల్లి : సినీ ప్రపంచానికి తనను పరిచయం చేసింది దర్శకుడు రాంగోపాలవర్మ అని మ్యూజిక్ కంపోజర్ చదరం రవిశంకర్ అన్నారు. పట్టణంలో విజయరామరాజుపేట మరిడిమాంబ ఆలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 150 సినిమాలకు అసిస్టెంట్ మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసానని బాలివుడ్ సూపర్ స్టార్ అమితాబచన్‌తో తాను మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసానని జీవితంలో అది నాకు మరిచిపోని సంఘటన అని అన్నారు. రాంగోపాలవర్మ దర్శకత్వం వహించిన రంగీళ 2 సినిమాకు తానే మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసానని అన్నారు. వర్మతో ఇప్పటివరకు 8 సినిమాలు చేసామని, తనను ముంబై తీసుకువెల్లింది కూడా వర్మనే అని, ఆళ్ల అవినాష్ తాను, నీరాజనం సినిమాలు తీయడం జరిగిందన్నారు. తాను ప్రపంచంలో అమెరికా, సింగపూర్, మలేషియా, దుబాయి తదితర దేశాల్లో పర్యటించానని, తమ స్వగ్రామం మునగపాక మండలం, గణపర్తి అని, తండ్రి రైల్వే చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసారని తనకి చిన్నప్పటి నుంచి మ్యూజిక్ అంటే ఇష్టమని, ఇంతటి వాడని అయ్యేందుకు మా తల్లిదండ్రుల సహకారమేనని అన్నారు. భార్య ఇద్దరు కుమార్తె లు ఉన్నారని భార్య పిహెచ్‌డి చేస్తున్నారని అన్నారు. రెహమాన్, వాసురావు, కోటి వందేమాతరం శ్రీనివాస్ వద్ద అసిస్టెంట్ మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసానని తను మొదటి మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసిన చిత్రం ప్రియమణి నటించిన చండీ చిత్రం అని అన్నారు. ఇప్పటివరకు 20 సినిమాలకు మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేసానని, మంచు మనోజ్ నటించిన ఎటక్ సినిమాకు, అలాగే అక్కినేని నాగార్జున నటిస్తున్న చిత్రాన్ని కూడా తాను కంపోజర్‌గా పనిచేస్తున్నాని రవిశంకర్ అన్నారు. మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తమచే ఏర్పాటు చేసిన సిని మ్యూజికల్ నైట్‌ను అందరూ ఆశ్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, ఆళ్ల రామచంద్రరావు, పలక సత్యనారాయణ, యల్లంకి సత్తిబాబు, బొట్టా నాయుడు, పలక రాము, దాడి జగన్, ఆడారి స్వామి, ఆడారి కుమార్, ఉగ్గిన నర్సింగరావు, అప్పికొండ వెంకటరావు, పట్టణ బిజేపి ప్రధాన కార్యదర్శి కర్రి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబను దర్శించుకున్న రవిశంకర్



అనకాపల్లి : మరిడిమాంబ జాతర సందర్భంగా విచ్చేసిన ప్రముఖ మ్యూజిక్ కంపోజర్ రవిశంఖర్, సాక్షి హెూల్కర్ అమ్మ వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, ఆళ్ల రామచంద్రరావు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ సాగర్‌నగర్ బీచ్‌లో అపశృతి చోటు చేసుకుంది శివరాత్రి జాగరణ అనంతరం సముద్ర స్నానం కోసం వచ్చిన వారిలో ఐదుగురు గల్లంతు ఆయ్యారు. వీరి తండ్రి, కొడుకులు కూడా ఉన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
స్వచ్ఛ ఆంధ్ర
స్వచ్ఛ విశాఖ
'e' Procurement S.Tender Notice No.56/2017-18/E.E-VI/DB/Dt:14-02-2018
01. Number of Works : 1 No
02. Value of Works : Rs.434676/-
03. Down Loading Starting Date : 14-02-2018 @ 08.00 PM
04. Down Loading End Date : 19-02-2018 @ 12.00 PM
Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E-VI before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.
For COMMISSIONER
బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

## చిప్పాడ లో ఘన వ్యర్థాల నిర్వహణా కేంద్రం వేరే చోట పెట్టాలని అందోళన

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో సర్వే నెం 52 రు లో నిర్మించ తల పెట్టిన ఘన వ్యర్థాల నిర్వహణా కేంద్రంను అనెంబరు లో గల రైతులు అభ్యంతరం తెలిపారు .ఇందు లో ఇళ్ళ నిర్మాణంకోసం చేతి పంపులు కూడా వేసి ఉంచిన స్థలానికి సమీపం లో ఘన వ్యర్థాల నిర్వహణా కేంద్రం ఏర్పాటు చెయడం సరికాదని దాన్ని వేరే చోట నిర్మించ డానికి స్థలాన్ని కేటాయించాలని రైతులు కోరారు. సదరు ప్లాంటు నిర్మాణం వలన చుట్టుపక్కల ప్రాంతం వారికీ దుర్వాసన నుండి అనారోగ్యం పాలుఅవుతామని మరియు భూగర్భ జలాలు కూడా పాడవుతాయని ప్రజలు భయందోళనలకు గురి అవుతా మని అలాగే ఈ ప్రాంతంలో ఉన్న తాత్కాలిక స్మశాన వాటిక వలన రైతులు నిత్యం ఇబ్బంది పడుతున్నామని,ఈ ప్లాంట్ కేవలం రాజకీయ దురుద్దేశంతో మాత్రమే చేయు చున్నారని అన్నారు.గత పంచాయతీ లో ఇదే సర్వే నెంబరు లో సుమారు 50 గృహాలు బడుగు బలహీన వర్గాల కోసం కేటాయించారు.దినిని పంచాయతీ వారు తీర్మానించడమే కాకుండా ఐదు మంచినీటి బోరులు కూడా వేసారని .కేవలం రైతుల మీద రాజకియ కక్షల నేపేద్యం లో ఈ ప్లాంట్ ను నిర్మించ డానికి పూనుకున్నారని.ఈ ప్రాంతం లో యున్న దివీస్ రసాయన కంపినీ కారణంగా భూగర్భ జలాలు కలుషిత మైయ్యని,ఇప్పుడు ఈ వ్యర్థ నిర్వహణా కేంద్రం మరియు స్మశాన వాటిక వలన ఈ త్రాగునీటి బోర్ లు పూర్తిగా కలుషితం అవుతాయని రైతులు వాపోయారు వెంటనే మాకు న్యాయం చేసి మ ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

## సత్తా చాటిన గుంటూరు జిల్లా కోడెలు

కంభం : శివరాత్రి పండుగను పురస్క రించుకుని చిన్నకంభం గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన కోడెల బలప్రదర్శన పోటీలకు అనూహ్య స్పందన వచ్చింది. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించిన ఈ పోటీల్లో గుంటూరు జిల్లా పెద్దగార్లపాడుకు చెందిన కె.వెంకటరెడ్డి కోడెలు సత్తాచాటి ప్రథమ స్థానంలో నిలిచాయి. రెండో స్థానంలో గుంటూరు జిల్లా యామ వారిపాలేనికి చెందిన సముద్రాల ప్రమీల, నర్సరావుపేటకు చెందిన వెంగయ్య కోడెలు నిలిచాయి. మూడో స్థానంలో దర్గాకు చెందిన మేకల రాజు, తర్లుపాడుకు చెందిన యరదేశి శ్రీను కోడెలు, నాలుగో స్థానంలో గుంటూరు జిల్లా మాచవరానికి చెందిన బొడిచెర్ల అంజిరెడ్డి, తర్లుపాడు మండలం సీతానాగులవరానికి చెందిన నాదెళ్ల లక్ష్మయ్య కోడెలు, అయిదో స్థానంలో ఔరంగాబాద్‌కు చెందిన కాలె వెంకటరమణ, సూరెపల్లికి చెందిన బిజ్జం వెంకట సుబ్బారెడ్డి కోడెలు, ఆరో స్థానంలో బేస్తవార పేట మండ లం ఖాజీపురానికి చెందిన ఓగినాటి శ్రీదేవి కోడెలు నిలి చాయి. గెలుపొందిన కోడెల యజమానులకు పిదప రామ చంద్రారెడ్డి, పిదప శరబారెడ్డిలు రూ.20 వేలు, శాయల వీరారెడ్డి కుమారులు వేంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డిలు రూ.15 వేలు, పిదపా రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డిలు రూ.10 వేలు, శ్రీప్రిత్విక్‌రెడ్డి రూ.8 వేలు, పిదపా వీరా రెడ్డి, రమేష్‌రెడ్డిలు రూ.5 వేలు, ఆలయ కమిటీ సభ్యులు రూ.3 వేల నగదు బహుమతులుగా అందించారు.

## ఆంధ్రప్రదేశ్ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళండి ...... రాధమ్మ



అమలాపురం : కేంద్ర బడ్జెట్‌లో ఏపికి అన్యాయానికి నిరసనగా ఈనెల9నుండి 11వరకూ మూడురోజులపాటు విలే నిరహార దీక్షలు చేసిన సమాజిక వేత్త రాధమ్మ మరో ఉద్యమానికి తెరలేపింది. ఈఉద్యమంలో బాగంగా బుదవారం స్థానిక సూర్యనగర్ లో పొస్టుకార్డు ఉద్యమం చేసారు.పొస్టు కార్డు ద్వారా ప్రధాని మోడీకి ఏపి డిమాండ్స్‌ను వ్రాయాలని కొరారు. ఈఉద్యమంలో అందరూ పాల్గొని తనుచేపట్టిన మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.రాధమ్మ ప్రధాని నరేంద్రమోడీ కార్యలయానికి పొసుకార్డుద్వారా ఏపి డిమాండ్స్‌ను తెలియపరుస్తూ పొస్టుకార్డులను పంపారు.ఈ కార్యక్రమాని ప్రజలుందరూ ఏపి న్యాయం జరిగేవరకూ అందరూ కార్డులను పొస్టుచేయాలని పిలుఏపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్నాల వెంకటరమణ, మల్లిఖార్జునరావు,ఇళ్ళ నరసింహారావు, టి.ప్రభాకరరావు, రాంజీ రెడ్డిబాబు,కాంద్రుగుల నాగవెంకట ప్రసాద్, ల్యాబ్ రాజు,భాగ్యలక్ష్మీ, రమణ,శ్రీమతి ధన్వంతరి, ఫేక్ మదీనాతదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకెకు 'అల్లూరి' తైలవర్ణ చిత్రం బహుకరణ



కాకినాడ : దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు 'విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజును యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయం ఉపకులపతి వి.ఎస్.ఎస్.కుమార్ అన్నారు. అటువంటి వీరుని విస్మరించకూడదని, ఆయన చరిత్ర వ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. బుధవారం రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు వి.సి. కార్యాలయంలో ఆయన్ను కలసి బ్రిటీషు సైనికాధికారి గుడాల్ అల్లూరిని చెట్టుకుకట్టి కాల్చివేస్తున్న తైలవర్ణ చిత్రాన్ని జెఎన్‌టియుకెకు బహుకరించారు.

ఈ సందర్భంగా పడాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ ఇచ్చిన రంపచోడవరం కేంద్రంగా 14వ నూతన జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం వారి కాలం పూర్తి అయ్యేలోగా వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కోశాధికారి బళ్ళా శ్రీనివాస్ (మయూరి శ్రీను), రాష్ట్రకార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### తొలిసారి ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష

వ్యవహరించడం ఏంటని మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దరఖాస్తులో ఆప్షన్లు పెట్టకపోయినా.. కొందరు విద్యార్థులకు పక్క రాష్ట్రాల్లో, మరికొందరికి రాష్ట్రంలోనే వందల కిలోమీటర్ల దూరంలో పరీక్షా కేంద్రాలను కేటాయింపు ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. ఆన్‌లైన్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను దక్కించుకున్న ప్రైవేటు సంస్థ సమర్థతపైనా ఫిర్యాదులు వస్తుండడంతో ఈ విషయాన్ని గురువారం జరిగే సమీక్షలో తీవ్రంగా చర్చిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు.

### కేంద్ర మాజీ మంత్రి బుల్లిరామయ్య కన్నుమూత

1991, 1996, 1999 ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశంపార్టీ తరపున పోటీచేసి గెలుపొందారు. 1996-98 మధ్య కేంద్ర వాణిజ్యశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. జిల్లా రాజకీయాలలో రెండు దశాబ్దాల పాటు కీలకపాత్ర వహించిన బోళ్ల బుల్లిరామయ్య వివాదారహితుడిగా, సౌమ్యుడిగా, స్నేహశీలిగా గుర్తింపు పొందారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయవేత్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన మృతి వార్త తెలియగానే ఆంధ్రా షుగర్స్ కుటుంబసభ్యులు, తెదేపా శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**సీఎం చంద్రబాబు సంతాపం**

బుల్లి రామయ్య మృతిపట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మంత్రులు నారా లోకేశ్, కామినేని శ్రీనివాస్, కళా వెంకట్రావు తదితరులు ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

### విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాల్సిందే

చెందిన 7 స్టేషన్లను కొత్త జోన్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. రైల్వేజోన్ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా కట్టుబడి రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు.

### సుష్మాస్వరాజ్ ఒక విశిష్ట నాయకురాలు

మంత్రిగా భారత విదేశీ విధానానికి ఒక రూపం ఇవ్వడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. చురుకుగా స్పందించే తత్వం, దయాగుణం ఆమెను ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులకు దగ్గర చేర్చింది. ఆమె చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ ఓ ట్వీట్‌లో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి సుష్మాస్వరాజ్ కూడా వెంటనే ట్వీట్‌లో స్పందించారు. తన పట్ల అవ్యాజమైన వాత్సలం చూపించిన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

### గనుల రంగానికి అధిక ప్రాధాన్యత

మంత్రి కేటీఆర్, కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తోపాటు దేశ విదేశాల నుంచి 500మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సులో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు.

ఖమ్మం జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం సహకరించాలని మంత్రి కేటీఆర్ కోరారు. తెలంగాణలో గ్రానైట్ గనులున్నాయి. గ్రానైట్ పరిశ్రమ వృద్ధికి అనేక చర్యలు తీసుకున్నం. తెలంగాణలో అత్యుత్తమ శాండ్ పాలసీ తీసుకొచ్చినం. కొత్త ఇసుక విధానం ద్వారా పర్యావరణాన్ని కాపాడుతున్నం. ప్రజలకు ఇసుకను అందిస్తున్నమని కేటీఆర్ పేర్కొన్నారు. టీఎస్‌ఐపాస్ ద్వారా మైనింగ్ రంగంలో పెట్టుబడులు ఆకర్షిస్తున్నం. గనుల్లో కార్మికుల రక్షణకు కొత్త టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ చెప్పారు.

### రాజీనామాలు చేసేందుకేనా ప్రజలు గెలిపించింది?

డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను ప్రధాని మోదీ అమలు పరుస్తున్న సమయంలో ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని జగన్ ప్రకటించడం సమంజసంగా లేదని హరిబాబు విమర్శించారు.

### ఎందుకీ జగన్నాటకం..

జగన్ తెరతీశారని, నిజంగా రాజీనామా చేసే ఆలోచన వారికుంటే 2016లోనే ఆ పని చేస్తే మీ చిత్తశుద్ధిని అందరూ నమ్మేవారని ఆరోపించారు. వచ్చే ఏడాదే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, ఇప్పుడు ఏప్రిల్ 6న వైసీపీ ఎంపీలు రాజీనామా చేస్తామంటున్నారని తెలిపారు. 2016లోనే రాజీనామా చేసి ఉంటే నంద్యాల ఉప ఎన్నికతోనే ఈ లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేవారని అప్పుడు నంద్యాల అసెంబ్లీకి వచ్చిన ఫలితాలే

లోక్‌సభ స్థానాలకు వచ్చేవని మంత్రి గంటా వ్యాఖ్యానించారు. రాజీనామాలకు గడువు ఏప్రిల్ 6గా విధించారని, అలా కాకుండా ఏప్రిల్ 1 అయితే బాగుంటుందని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎందుకంటే ఆ రోజు ఫూల్స్ డే కాబట్టి, మరోసారి తమను ఫూల్స్ చేయడానికి రాజీనామా డ్రామాలకు తెరతీశారని ప్రజల అనుకుంటున్నారని గంటా పేర్కొన్నారు.

ఇటీవల జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో జగన్ మాట్లాడుతూ.. బీజేపీతో కలుస్తామని చెప్పారని, తనపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవడం కోసమే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అడక్కముందే బీజేపీకి మద్దతు ప్రకటించారు.. వైసీపీ ఎంపీల రాజీనామా కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని, జగన్ మరో నాటకానికి తెరతీశారని అన్నారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో పోరాడి అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. రాష్ట్రానికి ఎవరు న్యాయం చేస్తారో ప్రజలకు బాగా తెలుసని, జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా 2014 ఎన్నికల ఫలితాలే 2019లోనూ పునరావృతం అవుతాయని జోస్యం చెప్పారు.

జగన్ ఒక్కోసారి సైకోలా ప్రవర్తిస్తున్నారని, గతంలో విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పోలీసులతో జగన్ ప్రవర్తించిన తీరుని ప్రజలు ఇంకా మర్చిపోలేదని గంటా గుర్తుచేశారు. అనంతరం విజయవాడలో జగన్ కలెక్టర్‌తో వ్యవహరించిన తీరు కూడా ఎలా ఉందో ప్రజలకి తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి అయిపోయినట్లు జగన్ ఊహల్లో ఉన్నట్లున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నవరత్నాల పేరుతో మోసపూరిత వాగ్దానాలు, పాదయాత్ర సమయంలో జగన్ ఇస్తున్న హామీలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను అమలు చేయడానికి నిధులను బిల్‌గేట్స్ నుంచి తీసుకొస్తే వీటిని నెరవేర్చలేరని అన్నారు. జగన్ వైఖరి నచ్చకే ఇప్పటికే 23 మంది ఎమ్మెల్యేలు టీడీపీలో చేరారని, ఆయన వ్యవహార శైలి మారకపోతే ప్రతిపక్ష హెూదా కూడా దక్కదని హెచ్చరించారు.

### ఏవోబీలో ముమ్మరంగా కూంబింగ్

చేస్తుండగా మావోయిస్టులు తప్పించుకున్నారు. తప్పించుకున్నవారిలో మావోయిస్టు అగ్రనేత ఆర్‌కే పాల్గొన్నట్లు నిఘా వర్గాల సమాచారం.

సంఘటనా స్థలం నుంచి భారీ తుపాకులతో పాటు పేలుడు సామాగ్రి, 45 కిట్ బ్యాగ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి డీఎస్పీ అనిల్ ఆధ్వర్యంలో కూంబింగ్ పార్టీలను వైజాగ్ నుంచి పంపించారు. అటు మావోయిస్టులు, ఇటు పోలీసుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నిధుల వరద

కాకినాడ : రాష్ట్రాభివృద్ధిలో భాగంగా కేంద్ర నిధులు వరదలా పంపిందని బాజాపా నాయకులు పేర్కొన్నారు.దీనిలో భాగమే ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన ప్రాధాన్యతఅన్నారు.బాజాపా నాయకులు స్థానిక సరోవర్ పోర్టుకోలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలోబాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడా కృష్ణమోహన్,ఉంగరాల వెంకటరమణ (చినబాబు)రాష్ట్రబాజాపా కిసాన్ మోర్చ కార్యదర్శిరాంకుమార్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం వేల కోట్లరూపాయ లనిధులు మంజూరు చేసిందన్నారు.పోలవరం ముంపు ప్రాంతాలను విలీనం చేసి రాష్ట్రప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన ఘనత భారతీయ జనతా పార్టీదేనన్నారు.విద్యా,సాంకేతిక ప్రయోజనాలు అందించే ప్రతిష్టాత్మకమైన ఐఐటి,ఎన్ఐఐటి వంటి9 9 ప్రాజెక్టులను రాష్ట్రానికి వరసగాభాజాపా ప్రభుత్వం ఇచ్చినా...వాటి ఏర్పాటుకు తగిన స్థలాలను కేటాయించలేక పోవడం రాష్ట్రవైఫల్యమేనన్నారు.స్మార్ట్ సిటీ నిధులను విస్తృతంగా అందిస్తున్నది కేంద్రమేనని గుర్తు చేసారు.కత్తిపూడి...పామర్రు జాతీయ రహదారిని4వేగా మార్చడం,విశాఖ పట్టణం రోడ్డును6వేగా మార్చేందుకు కేంద్రంనిధులను కేటాయించిందన్నారు.రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా కేంద్రం పనిచేస్తుంటే మిత్రపక్షం కేంద్రం మాటే తేవకపోవడం విడ్డూరమన్నారు.ఈకార్యక్రమంలో బులేట్ సురేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జోన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు

- కమిషనర్ హరినారాయణన్

- రూ.70 లక్షలతో 5 కాంపాక్టర్స్
- రూ.18.72 లక్షలతో స్కిడ్ స్పేర్ లోడర్
- భీముని గుమ్మం పాఠశాల సందర్శన
- దేవుని గుమ్మం వెంకటేశ్వరస్వామి గుడి సందర్శన
- చింతావీధి, నాయుడు వీధి, స్టేషన్ రోడ్ల అభివృద్ధి విస్తరణ
- 2013 నుండి నేటివరక రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు
- పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించిన కమిషనర్
- రూ.10 కోట్లతో 31 పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు



విశాఖపట్నం (అనకాపల్లి) : జివిఎంసి పరిధిలోని అనకాపల్లి జోన్ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా అనకాపల్లి జోనల్ ఆఫీస్, స్టేషన్ రోడ్డు, చింతావీధి, నాయుడు వీధి రహదారి విస్తరణ పనులను బుధవారం ఆయన శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జోనల్ ఆఫీస్ ప్రాంగణంలో రూ.70 లక్షలతో సమకూర్చుకున్న 5 మినీ కంపాక్టర్స్‌ను, ఒక స్కిడ్ స్పేర్ లోడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను స్వచ్ఛ సర్వేక్షన్ నిబంధనలకనుగుణంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనకాపల్లి, విలీన గ్రామాల పరిశుభ్రతకు రూ.2కోట్లతో స్వచ్ఛ వాహనాలు కంపాక్టర్ బిన్స్ తదితర సామగ్రి సరఫరా చేసినట్లు వివరించారు. రూ.1.03 కోట్లతో కమ్యూనిటీ హాల్, రూ.2 కోట్లతో అన్ని టాయిలెట్లను అందంగా రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.10 కోట్లతో 31 పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించారని, కౌన్సిల్ అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. 2013 నుంచి నేటివరకు అనకాపల్లి జోన్‌లో రూ.90కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తదుపరి స్టేషన్ రోడ్డు, నాయుడు వీధి, చింతా వీధులలో రహదారి విస్తరణ పనులను పరిశీలించి ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభిలసించారు.కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు పీలా గోవిందు, సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి జోన్‌కు అర్హులైన అందరికీ గృహాలు పథకం కింద 6500 గృహాలు మంజూరై వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రహదారి విస్తరణ పనులను ఏప్రిల్ నాటికి పూర్తయ్యేలా చూడాలని కమిషనర్‌ను కోరారు.అనంతరం పార్కుగా రూపొందించిన డంప్ యార్డును, పొడి చెత్త విభజన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ప్రక్కనే ఖాళీగా ఉన్న స్థలం, చెత్తాచెదారాలతో నిండి ఉన్నదాన్ని పరిశీలించి వెంటనే చెత్తను తొలగించడం, తద్వారా స్థలాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. జి.వి.ఎం.సి కమిషనర్ హరి నారాయణన్‌ను శాసనసభ్యులు పి.గోవింద సత్యనారాయణ అభినందించారు. .తొలుత భీముని గుమ్మం పాఠశాలను సందర్శించి బయోమెట్రిక్ పరిశీలించి పిల్లలతో ముచ్చటిం చారు. అనంతరం దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి గుడిని సందర్శించారు. దేవుని చిత్రాలను, సరస్వతీ దేవి చిత్రాలను ఆవిష్కరించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ షేక్ సుభాని, ఎస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ.రాయలబాబు, ఇ.ఇ. ఉదయ్ కుమార్, డి.ఇ. వెంకటరావు, డి.సి.పి. రాంబాబు, ఎ.సి.డి. అమ్మాజిరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పత్రికా సమావేశంలో శాసనసభ్యులు, కమిషనర్ పాల్గొన్నారు.

# సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం పనుల పరిశీలన

పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



సీమెన్స్ కేంద్రం ఏర్పాటు పనులు పరిశీలిస్తున్న వీసీ జి.నాగేశ్వర రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు బుధవారం సందర్శించారు. సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించారు. వర్సిటీ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పనులు జరుగు తున్న ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీ లించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సాధ్యమై నంత త్వరగా అందుబాటులోనికి తీసుకు రావాలని సూచించారు. కేంద్రం ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో సిద్ధం చేయా లని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నెలాఖరు నాటికి సిద్ధం చేసి ప్రారంభోత్సవం చేయించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, డీన్ వజీర్‌మహ్మద్, ఇంజనీరింగ్ కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పటిష్టమైన ఏర్పాట్లు

- గత ఏడాది కంటే మరింత ఘనంగా సదస్సును నిర్వహించేందుకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈ నెల 24,25,26 తేదీల్లో విశాఖలో జరగునున్న పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు గత ఏడాది కంటే మరింత ఘనంగా ఈ సదస్సు నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో సిఐఐ ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమై సదస్సు నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా విశాఖలో నిర్వహించిన ఈ సదస్సు మంచి ఫలితాలను ఇచ్చాయనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది భారత పరిశ్రమల సమాఖ్య, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విశాఖలోనే నిర్వహించేందుకు నిర్ణయించడమైందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు, మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా సుమారు 20దేశాలకు చెందిన రెండు వేలమంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం వుందని, అందుకు తగ్గట్టుగా గతంలో కంటే మరింత భారీ స్థాయిఓ హార్బర్ పార్కు రోడ్డులోని ఏపిఐఐసి గ్రౌండ్స్‌లో భారీ స్థాయిలో తాత్కాలిక ప్రాతిపదికన ఐదు కన్వెన్షన్ హాళ్లను, పలు ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విశాఖ విమానాశ్రయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి సదస్సుకు హాజరయ్యే అతిథులకు సాదర స్వాగతం పలకాలని అధికారులను ఆయన సూచించారు. ఆయా కమిటీలకు అప్పగించబడిన పనులను పటిష్టంగా నిర్వహిస్తూ ఈ సదస్సును విజయవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. నగరాన్ని అంతా సుందరంగా తీర్చి దిద్దాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలని వుడా, జివియంసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజు, జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖర్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌సతీష్, మహేంద్ర పాత్రుడు, వుడా కార్యదర్శి శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వరరావు తదితరులతోపాటు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పిఎంజిఎస్‌వై రహదారులను

# గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: జిల్లాలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద చేపడుతున్న రహదారుల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను సూచించారు. బుధవారం కలెక్టర్ ఛాంబరులో పంచాయితీరాజ్, అటవీశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పిఎంజిఎస్‌వై కింద జిల్లాలో 148.89 కోట్ల రూపాయలతో 59 పనులు మంజూరు కాగా 29 రహదారి పనులు పురోగతిలో వున్నాయని, 10 పనులు టెండర్ల స్థాయిలోనూ, 12 పనులు అటవీ క్లియరెన్సుకు వున్నాయని, నక్సల్ పరిధిలో 8 రహదారులున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రగతిలో నున్న రహదారులను ఫిబ్రవరి, మార్చి నెలలోపల పూర్తి చేయాలన్నారు. అటవీ క్లియరెన్స్ వున్న 10 రహదారుల పనులను సమీక్షిస్తూ అటవీ, పంచాయితీ ఇంజనీరింగ్ అధి,కారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నక్సల్ ప్రాంతంలో నున్న రహదారుల కోసం జిల్లా ఎస్‌పితో లైజన్ చేసుకుంటూ, సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఇ వేణుగోపాల్, ఇంజనీర్లు హాజరైనారు.

## నిర్విరామంగా స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న

## ఆడారి కిషోర్‌కుమార్‌ను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: గత 365 రోజులు నుండి నిర్విరామంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, జమ్ము కాశ్మీర్, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలో నిర్వహిస్తూ విశాఖ నగరానికి తలమానికంగా నిలుస్తున్న బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఆడారి కిషోర్‌కుమార్‌ను కలెక్టర్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు విశాఖలో వున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ సంస్థలతో పాటు సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆడారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 5లక్షలు మంది ప్రజలకు అవగాహన కల్పించామని ప్రధాని నరేంద్రమోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని అన్నారు. 365 స్వచ్ఛ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## ఘనంగా

# దామోదర సంజీవయ్య జన్మదిన వేడుకలు



దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న హేతర్‌వాలిక్, వి.కేశవరావు

సబ్బవరం: మండలంలోని గొటివాడ దగ్గర ఉన్న దామోదర సంజీవయ్య లా యూనివర్శిటీలో బుధవారం దామోదర సంజీవయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా అమెరికా హార్వర్డు లా యూనివర్శిటీ ప్రతినిధి హేతర్ వాలిక్ మరియు ప్రశాంత్ యాదవ్ డివిఎస్ఎన్ ఎల్‌యు ఉపకులపతి వి.కేశవరావు పాల్గొని దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేతర్‌వాలిక్ మాట్లాడుతూ ఇండియాలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థికంగా వెనుకబడిన వారికి విదేశాలలో ఉన్నత చదువులకు హార్వర్డు లా యూనివర్శిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

వైస్‌ఛాన్సలర్ కేశవరావు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య గొప్ప మానవతావాది అన్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రిగా వుండేవారన్నారు. ఆయనను గుర్తించుకోవాలన్నారు. మన రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా 1921లో పనిచేశారన్నారు.

ఈ కార్యక్రమంలో దయానంద్‌మూర్తి, ప్రజా సంబంధాల అధికారి విశ్వచంద్ర, కో- ఆర్డినేటర్ సిహెచ్.లక్ష్మి, లా యూనివర్శిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు దామోదర సంజీవయ్య

నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కె.గోపాల్‌రెడ్డి



మహిళలకు బియ్యం పంపిణీ చేస్తున్న నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కె గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : చిరస్మరణీయుడు దామోదర సంజీవయ్య అని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కె.గోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర తొలిదళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం పేద మహిళలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 ఏళ్లకే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులుగా కూడా పనిచేశారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, వంశధార ప్రాజెక్టుకి కూడా ఆయన శంకుస్థాపన చేశారని అన్నారు. సేవా కార్య క్రమాల్లో భాగంగా సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఈ సేవా కార్యాక్రమం చేపట్టామని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు ప్రోత్సాహంతో చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహిళా నేతలు మధుర, రాజు, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18, 19 తేదీల్లో

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు

విశాఖపట్నం : ఈనెల 18, 19 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం శాఖ 2018 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీ డబ్ల్యూజేఎఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వరరావు భవన్‌లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. సభ్యత్వ నమోదుతో పాటు గుర్తింపు కార్డుల పంపిణీ కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంట్ల శ్రీనుబాబు హాజరు కానున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు సభ్యత్వ నమోదు, గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్ ఒక ప్రకటనలో కోరారు.

## బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీలో ఇంటి పన్ను బకాయి వసూళ్లపై అధికారులు దృష్టి సారించారు. ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ ముందుకు రాని వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు మున్సిపల్ అధి,కారులు తెలిపారు. ఎస్‌బిఐ కాలనీలో బకాయి దారుల ఇళ్లకు నోటీసులు అతికిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సింహాద్రి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరచిన

# డివైన్ టచ్ విద్యార్థులు



విశాఖపట్నం : ఇటీవల మధురవాడ మిథిలాపురి కాలనీలో గల మినీ ఇండోర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ అనుబంధ విద్యాసంస్థ డివైన్‌టచ్ ప్లే స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్‌లలో పాల్గొని తమ ప్రతిభను కనబరచి చి॥ ఎం.కృతి బంగారు పతకాన్ని, చి॥ బి.వైష్ణవి బ్రౌంజ్ పతకాన్ని, చి॥ ఎం.శంతన్ బ్రౌంజ్ పతకాన్ని, చి॥ ఎం.ప్రయాజ్ఞ చరిష్‌తేజ్ బ్రౌంజ్ పతకాన్ని మరియు ప్రశంసాపత్రాలను పొందారు. వీరికి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) లో గొప్ప శిక్షకునిగా పేరుగాంచిన ఎ.మాకరాజు కరాటే శిక్షణ ఇచ్చారు. బంగారు పతకాన్ని మరియు బ్రౌంజ్ పతకాలను సాధించిన విద్యార్థులను డివైన్ టచ్ ప్లే స్కూల్ ప్రిన్సిపల్ నేహాదాస్, ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు.

# విజయభాను సంపాదకీయం

## కృషి అభినందనీయం

నేర నిరూపణ జరిగి ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించబడిన వ్యక్తులు పార్టీలను నడిపిస్తూ, ఎన్నికల్లో పాల్గొనే వ్యక్తుల ఎంపిక ప్రక్రియను చేపట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. నిబంధనల ప్రకారం దోషిగా తేలిన వ్యక్తి ఎన్నికల్లో పాల్గొనకూడదు. అయితే, అదే వ్యక్తి పార్టీ పదవిలో ఉంటూ తన ప్రతినిధులను పోటీకి దించుతాడు. అంటే వ్యక్తిగా తాను చేయ కూడని పనిని సమిష్టిగా తన ప్రతినిధులతో చేయించగలడు. ఇది పవిత్రమైన ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అంశంఅని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. కనీసం అనర్హతగా ప్రకటించిన కాలం వరకు అయినా రాజకీయాలకు, పార్టీలకు దూరంగా ఉండాలని సూచించింది. నేరమయ రాజకీయాల పట్ల సుప్రీంకోర్టు స్పందన ఇదే మొదటిసారి కాదు. దశాబ్దకాలంగా నేరమయ రాజకీయాల ప్రక్షాళనా బాధ్యతను న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ భుజాన వేసుకున్నాయి. సందర్భానుసారంగా నేరస్థ రాజకీయాల పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ, రాజకీయ ప్రక్షాళనకు నడుంకట్టాయి. చట్టసభల్లో ప్రవేశించిన వారిపై నమోదైన కేసుల విచారణలో జాప్యాన్ని అత్యున్నత న్యాయస్థానం గతంలో తీవ్రంగా తప్పుపట్టింది. ఈ కేసుల సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించి చాలా కాలమేమీ కాలేదు. ఇప్పుడు తాజా వ్యాఖ్య ద్వారా నేరమయ రాజకీయాల ప్రక్షాళన అవసరాన్ని మరోసారి గుర్తుచేసింది.

స్వరాజ్యాన్ని సురాజ్యంగా మలుచుకునే క్రమంలో ఎంత మేరకు పురోగతి సాధించామో కానీ, నేరమయ రాజకీయాల్లో మాత్రం చాలానే పురోగతి ఉన్నది. ఆర్థిక పురోగతి, పారిశ్రామికీకరణ, అక్షరాస్యత, పేదరిక నిర్మూలన, ప్రజారోగ్యం, జీవన ప్రమాణాల పెరుగుదలలో మనం ఆశించిన దానికి ఆమడ దూరంలో ఉన్నాం. కానీ రాజకీయాల్లో మాత్రం నానాటికీ నేరస్తుల సంఖ్య పెరుగుతున్నది. సమాజాన్ని నేరాల నుంచి విముక్తి కలిగించాల్సిన రాజకీయ వ్యవస్థ తానే నేరమయం అయిపోయింది. ఇలాంటి నేపథ్యంలోంచే భారతీయ ఎన్నికల వ్యవస్థను, రాజకీయపార్టీల అభ్యర్థుల తీరుతెన్నులు, గుణగణాలపై అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రైట్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈడబ్ల్యూ) అధ్యయనం చేశాయి. పదేండ్ల కాలాన్ని ప్రామాణికంగా చేసుకుని పరిశోధన చేసిన ఈ స్వచ్ఛంద, పౌరసంస్థలు చట్టసభల్లో తిష్టవేసిన ప్రజాప్రతినిధుల నేర చరిత్రను విప్పిచెప్పాయి. మన రాజకీయ పార్టీల డొల్లతనాన్ని బయటపెట్టాయి. 2004లో దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన 62,847మందిలో 11,063 మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించుకున్నారు. ఇదేకాలంలో గెలిచిన వారిలో కూడా 8,790మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 5,253 మందిపై తీవ్రమైన కిడ్నాప్, హత్య, దోపిడీ లాంటి నేరారోపణ లున్నాయి. తీవ్రమైన నేరాలంటే ఐదేండ్లకంటే ఎక్కువ శిక్షపడటానికి అవకాశం ఉన్న కేసులు అని అర్థం. ఇక 543మంది లోక్‌సభ సభ్యుల్లో 162మందిపై క్రిమినల్ కేసులుండగా అందులో 76మందిపై తీవ్రమైన నేరారోపణ లున్నాయి. 40 మంది రాజ్యసభ సభ్యులపై నేరాభియోగా లుండగా, 16మందిపై తీవ్రమైన నేరారోపణలున్నాయి. దేశవ్యాప్తంగా 4032మంది ఎమ్మెల్యేల్లో 1258మందిపై నేరా రోపణలుండగా, 15 శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. ఈ ఎంపీ, ఎమ్మెల్యేల్లో కాంగ్రెస్ వారు ఎనిమిది శాతం ఉంటే, బీజేపీ వారు 13శాతం ఉన్నారు!

రాజకీయపార్టీలు సిద్ధాంతాలు, విలువలకు తిలోదకాలిచ్చి ధనబలం, కండబలానికి పెద్ద పీట వేయటంతోనే ఈ దుస్థితి వచ్చింది. జాతీయోద్యమ కాలంనాటి ఆదర్శాలు ఆవిరై మతం, కులం, వర్గానికి పెద్దపీట వేస్తున్న పార్టీలు గెలుపు గుర్రాలకు పెద్దపీట వేస్తున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీల్లో ఆసీనులైన ప్రజాప్రతినిధుల రూపురేఖలే ప్రజాస్వామ్య పరిణతికి ముఖ చిత్రంగా రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. జన జీవితంలో బయట చేతులు కలుపటానికే సంకోచించే, సిగ్గుపడే వ్యక్తులతో రాజకీయనేతలు భుజంభుజం రాసుకుని తిరుగుతూ నేరగాళ్లతో అంటకాగటం ప్రజాస్వామ్యానికే హానికరం. ఇప్పటికైనా పార్టీలు అధికారం కోసం అడ్డదారుల తొక్కే సంస్కృతికి తిలోదకాలివ్వాలి. ప్రజాజీవనంలో విలువలు పెంపొందించే క్రమంలో తమలో విలువలకు, సిద్ధాంత రాజకీయాలకు ప్రాధాన్యమివ్వాలి. బ్రిటన్, ఆస్ట్రేలియా లాంటి ప్రజాస్వామ్య దేశాలు రాజ్యాంగ సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు పటిష్ఠ సంస్కరణలు చేపడుతున్నాయి. ఈ ప్రేరణతోనే దశాబ్దకాలంగా ఎన్నికల కమిషన్, అత్యున్నత న్యాయస్థానం రాజకీయాల ప్రక్షాళనకు పూనుకోవటం ఆహ్వానించదగినది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితేనే నిజమైన ప్రజాభిప్రాయం వెల్లడవుతుంది. ప్రజాస్వామ్యం పరిఢవిల్లు తుంది. దీనికోసం రాజ్యాంగ వ్యవస్థలు చేస్తున్న కృషి అభినందనీయం.

## తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రి సంజీవయ్య ఆశయ సాధనే లక్ష్యం



విజయనగరం : తొలి దళిత ముఖ్యమంత్రి క్రీ.శే. దామోదరం సంజీవయ్య 97వ జయంతి కార్యక్రమం బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ బొంగ భానుమూర్తి అధ్యక్షతన జరిగింది. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ తొలి దళిత కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఈ దేశంలో దళిత, ఆదివాసులకు రాజ్యాధికారం అందించగలుగుతుందని దానిలో భాగంగా కె.ఆర్.నారాయణ్ దళిత రాష్ట్రపతి చేయడం, మహారాష్ట్రకు దళిత ముఖ్యమంత్రిగా సుశీల్ కుమార్ షిండేను చేయడం, లోక్ సభకు దళిత మహిళను లోక్ సభ స్పీకర్‌ను చేయడం, ప్రస్తుతం లోక్ సభలో ప్రతిక్ష నాయకుడిగా మల్లిఖార్జున ఖార్గేను నియమించడం కాంగ్రెస్ పార్టీ ఆనాటి నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ , సోనియాగాంధీ నేటి రాహుల్ గాంధీ వరకు చెందుతుందన్నారు.

## అంటరానితంపై అవగాహన కార్యక్రమం




విజయనగరం : మహారాజ విజయరామ గజపతి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం దత్తత గ్రామం బొడ్డవలస గ్రామ పంచాయితీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ మూడవ రోజు సందర్భంగా సమాజిక చైతన్యంలో భాగంగా నిరక్షరాస్యత. అంటరానితనం సామాజిక రుగ్మతలు మీద ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అధ్యాపకులు గ్రామంలో ప్రజలతో ముఖాముఖి ప్రసంగి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పాల్గొన్న గురజాడ కళాశాల విద్యా సంస్థల చైర్మన్ కృష్ణజీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డప్పు శ్రీనులు పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ఏవిధంగా ఉపయోగపడుతుందో, విద్యార్థులు ఎంత కృషి చేస్తున్నారో దాని వాల్ల గ్రామనికి కాక విద్యార్థి దశలో ఏవిధంగా పరిపక్వత చెందుతుందో అని ప్రసంగించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంవిజిఆర్ కళాశాల ప్రధాన ఆచార్యులు డా.కె.వి.ఎల్.రాజు, సంపూర్ణ సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎం.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఓ డా.సర్వారావు, అసోసియేషన్ ఆచార్యులు పి.శ్రీనివాసరావు, సహాయ ఆచార్యులు ఇ.కళ్యాణ్, కె.అచ్యుత్‌వర్ధన్ పాల్గొన్నారు.

## 18న తెలుగుభాషా సేవాపురస్కార ప్రధానోత్సవం

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 మరియు గీతాంజలి విద్యాసంస్థలు, తెలుగు నాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పోలీస్ శిక్షణా కళాశాలలో ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి సహకారంతో తెలుగు భాషా సేవా పురస్కార ప్రదానోత్సవం జరుగనుందని ఎలయన్స్‌క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల నుండి 150 మంది ఈ అవార్డుకోసం దరఖాస్తు చేసుకోగా 30 మందిని ఎంపిక చేశామని, వివిధ కళాశాలల తెలుగు విభాగపు అధిపతులతో పాటు, ప్రముఖ రచయితలు, రచయిత్రులు ఈ అవార్డును అందుకోనున్నారని తెలిపారు కార్యక్రమంలో తొలుత పిటిసి ప్రిన్సిపల్ కె రాజశిఖామణి సంబంధిత ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలుగు భాష వికాసం కోసం అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఒంగోలు పోలీస్‌శిక్షణా కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.దెల్లీ, డి ఎస్పీ ప్రవీణ్‌కుమార్, తల్లిక్లబ్ అధ్యక్షులు పిన్నింటి సూర్య నారాయణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షులు విమలారాణి, గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా?

విజయనగరం: జిల్లాలోని వేపాడ మండలంలో పోతు బంది పాలెం, వెంకయ్యపాలెం చామలాపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో నిత్యం అక్రమ కలప రవాణా జరగడం పలు అనుమానాలకు తావిస్తున్నది. అక్రమ కలప రవాణా దారులు అధికారులకు చూపిస్తున్న అనుమతులకు రవాణా చేస్తున్న కలపకు పొంతన ఉండదు. ఇదంతా చూస్తే తప్పనిసరిగా రెవిన్యూ అధికారులకు తెలిసే వ్యాపారస్తులు రవాణా చేస్తున్నారన్న వాదన బలంగా నమ్మవచ్చు. కరకవలస రెవిన్యూ పరిధిలో గల రియల్ వ్యాపారి నందన వందనం అనే లేఔట్‌లో ఏవిధమైన అనుమతులు లేకుండా చెట్లు నరికి వేసారని ఆర్‌టిఐ చట్టం ద్వారా పక్కా సమాచారము కూడా తెలిపారు. ఈ మధ్యకాలంలో దబ్బిరాజుపేట స్మశానం వద్ద అనుమతులు లేకుండా ఎదురు బొంగులు సుమారు 500 వరకు గుట్ట వేసిన విషయం రెవిన్యూ అధికారులకు తెలిసినా ఏవిదమైన చర్యలు చేపట్టలేదు. నిల్వ ఉంచిన ఎదురురు బొంగులు రాత్రికి రాత్రే మాయమైపోయాయి. పచ్చదనం పరిరక్షించే అధికారులే అక్రమార్కులకు సహకరిస్తుంటే అక్రమాలకు పాల్పడేవారు ఎవరు బాధ్యత వహిస్తారంటున్నారు గ్రామంలో పలువురు ప్రజలు.

## భాష్యం పాఠశాలలో క్రీడా సంబరాలు

విజయనగరం: జిల్లాలోని బొబ్బిలి భాష్యం పాఠశాలలో బుధవారం క్రీడా పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి.వి. కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్చుత వల్లి పాల్గొని ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తమ అమూల్యమైన సందేశాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుడు హరిధరరావు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, సిఇఓ సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కవి సమయం

### 'సమర్త-సందడి'

'పుట్టుక్కు జర-జర టస్సుక్కున
తాటిచాప అల్లేడు మా మామయ్యరోయ్'
ఆ, చాపపై సమర్త పెండ్లి కూతరుగా జేసి
కూర్చోబెట్టింది - మా మేనత్తరోయ్
గంధిక చేసింది- నా కాబోయే కోడలని
శంఖం పూరించి ఉలాలు పోసాడు
మా వూరి జంగం దేవరయ్యరోయ్.
వీధి వాడవాలంతా!
అది ఎం గంధిక - అది ఎం గంధిక
గుస-గుసలు సాగించారురోయ్ ...'పుట్టుక్కు'
మా బంధు వర్గాలు - మా ఇంటికి
జర - జరన చేరారు రోయ్'
పిండివంటలు - అరిసెలు- బూరెలు
తీపి - తీపి మిఠాయిలతో
మా ఇల్లంతా నింపారురోయ్.
పది రోజులంతా తీపినే తినాలి
ఉప్పు-కారం మర్చి పోవాలి పెండ్లి కూతురని
నాచే గంధిక చేశారురోయ్
నోరు వచ్చన- చప్పన చేశారు మా పెరంటాలురోయ్... "పుట్టుక్కు"
'అయ్య! బాబోయ్'...
పదకొండవరోజు ఎప్పడా! అనుకున్నా!
వచ్చేసిందిరోయ్
మంగళస్నానం చేయించి - పట్టు వస్త్రాలు
నాచే ధరింపజేశారురోయ్
మా తాతగారిచ్చే బంగారు వడ్డానం
దండ కడియాలు- మువ్వల పట్టీలు
ధరింపజేశానురోయ్
అదిరిపోయా- అందగత్తెనయ్యానురోయ్... "పుట్టుక్కు"
బాజీ భజీంత్రీలు ఏర్పాటు చేశారురోయ్
నా కటౌట్‌లు వీధంతా కట్టారురోయ్
మేకలు- గొర్రెబోతులు కోశారురోయ్
విందూ-వినోదాలు ఘుమ-ఘుమజేశారురోయ్
వీడియోలు- ఫోటోలు జ్ఞాపకాలకై;
నాతో తీయించుకున్నారురోయ్;
జ్ఞప్తికలు పంచామురోయ్.
చిరంజీవ సుఖీభవ అంటూ
బహుమతులతో నా వడియంతా నింపారురోయ్... "పుట్టుక్కు'


...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం

| మాసం : మాఘ; తిథి: అమావాస్య రా.2.02; శ్రవణం ఉ.7.29; ఉ.వ.11.45ల 1.27. | గురువారం 15-02-2018 |
| --- | --- |

**మేషం** : దైవ, సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాయి. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవి ష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలి స్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు.

## సాయిబాబా చిన్న కథలు



### ఏది త్యాగము?


బుద్ధుడు ఏప్పుడు త్యాగనును గురించి, కోరికలను అరికట్టడం గురించి బోధిస్తుండేవాడు. ఒకసారి అతని శిష్యులు, "స్వామీ! మీరు మీ వద్ద ఒక ఢమరుకమును పెట్టుకొని యున్నారు. అది ఎందుకు? దానిని ఎప్పుడు మ్రోగిస్తారు" అని ప్రశ్నించాడు. " ఎవరు పరిపూర్ణ త్యాగముతో నా వద్దకు వస్తారో, ఆనాడు ఈ ఢమరుకమును మ్రోగిస్తాను" అన్నాడు బుద్ధుడు. ఈ వార్తను విన్నాడు ఒక ధనికుడు. తానే గొప్ప త్యాగి అని బిరుదు పొందాలని ఆశించాడు. ఆ ధనికుడు ఏనుగులపై ధనము, ఇంకా కొన్ని వస్తువులను తీసుకుని వస్తున్నంతలో దారిలో ఒక ముసలమ్మ "నాయనా! నాకు ఆకలిగా వుంది. ఏమైన పెడతావా" అని అడిగింది. ఆ ధనికుడు ఒక దానిమ్మ పండును ఆ ముసలమ్మకు ఇచ్చాడు. ఆ ముసలమ్మ ఆ దానిమ్మ పండును పట్టుకుని బద్ధుని వద్దకు వచ్చింది. అంతకు పూర్వమే ధనికుడు బుద్ధుని సన్నిధిలో తాను తెచ్చిన వస్తువాహనములను , ధనమును పెట్టి ఎప్పుడు ఢమరుకము మ్రోగుతుందో అని వేచియున్నాడు. ముసలమ్మ వణుకుతున్న చేతులతో అలసిపోయి మెల్లగా వచ్చి దానిమ్మ పండును బుద్ధునికి సమర్పించినది. వెంటనే బుద్ధుడు ఢమరుకమును మ్రోగించాడు. ధనికుడు ఆశ్చర్యముతో బుద్ధుని ప్రశ్నించాడు. " స్వామీ! ఇంత చిన్న పండు ఇచ్చినందుకా ఢమరుకమును మ్రోగించారు. ఎంతో డబ్బు, వస్తు, వాహనములు తెచ్చి ఇచ్చుట త్యాగము కాదా!? ఏది త్యాగము?" అని ప్రశ్నించాడు. దానికి బుద్ధుడు "అయ్యా! త్యాగము పరిమాణం మీద ఆధారపడి వుండదు. సమర్పించే సమయమనున వుండే భావము మీద ఆధారపడి వుంటుంది. నీవు ధనము, బంగారము ఇవ్వడములో గొప్పతనం లేదు. కాని ఆకలిగొన్న ఆ ముదుసలి తాను తినకుండా తన గురువునకు ఆ పండును అర్పించింది. తన ప్రాణమును కూడా లెక్క చేయలేదు. త్యాగము అనగా మనకు ఏది ప్రీతికరమో, ఏది ప్రధానమో దానిని అర్పించుటయే" అన్నాడు.

### ఎవరికి స్వర్గాధికారం?

ఒకానొకప్పుడు ముగ్గురు వ్యక్తులు స్వర్గద్వారాన్ని సమీపించారు. ఒక వ్యక్తి ద్వారపాలకునితో, "నేను సర్వశాస్త్ర పారంగతుణ్ణి. నాకు స్వర్గ ప్రవేశం కలిగించాలి" అన్నాడు. స్వర్గపాలకుడు, "అయ్యా! నీకు గ్రంథ పరిచయమే తప్ప అనుభవజ్ఞానం లేదు. నీకు స్వర్గమున ప్రవేశించడానికి అర్హత లేదు" అన్నాడు. రెండవ వ్యక్తి ద్వారపాలకునితో, "అయ్యా! నేను యజ్ఞయాగాదులను ఎన్నో అచరించిన సోమయాజిని ద్వారం తెరువు" అన్నాడు. ద్వారపాలకుడు, "అయ్యా! మీరు కేవలం స్వార్థబుద్ధితోతో యజ్ఞయాగాదులను ఆచరించారు.

...సశేషం

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# 9 మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు లొంగుబాటు



లొంగిపోయిన మిలీషియా సభ్యులు

నర్సీపట్నం : తొమ్మిది మంది మావోయిస్టు మిలీషియా సభ్యులు బుధవారం నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్ హఫీజ్ ఎదుట లొంగిపోయారు. కొయ్యూరు మండలం మఠంభీమవరం పంచాయతీ మండపల్లి గ్రామానికి చెందిన జర్త బొబ్బిలి(28), వంతల వీరన్న(45), జర్తా బాలరాజు(48), పాంగి మాగే(45), జర్త గంగమ్మ(40), కాకురి నారాయణమ్మ (40), కాకురి పార్వతి(20), జర్త సీతమ్మ(40), కాకురి లక్ష్మి(38)లలు లొంగిపోయారు. మావోయిస్టులైనా కుడుమల వెంకటరావు అలియాస్ రవి, విఆర్ఎల్ గోపాల్ అలియాస్ ఆజాద్, జాంబ్రిలు మూడు సంవత్సరాల క్రితం బయపెట్టి బలవంతంగా మిలీషియా సభ్యులుగా నియమించారని, మావోయిస్టులకు భోజ నాలు పెట్టడం, వారిని ఒక గ్రామం నుండి మరొక గ్రామంకు దారి చూపడం, ప్రజలను భయపెట్టి బలవంతంగా మావోయిస్టు సమావేశాలకు తరలించుట, అసాంఘిక కార్యక్రమాలలో పాలుపంచుకునేందుకు వారికి అన్ని విధాలా సహకరిస్తూ పోలీసు వారి కదలికలను ఎప్పటికప్పుడు వారికి తెలియజేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఏఎస్పీ తెలిపారు. స్వేచ్ఛాయుతమైన జీవనం కోసం లొంగిపోవారని, మావోయిస్టు మిలీషియా సభ్యులు స్వచ్ఛంధంగా లొంగిపోవాలని ఏఎస్పీ తెలియజేశారు.

# అటవీశాఖ అనుమతులకై రహదారి ఎదరుచూపులు?

వేపాడ : అంగట్లో అన్నీ ఉన్నప్పటికీ అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారయింది మండలంలోని కరకవలస శివారు మారిక గిరిజన గ్రామం రహదారి పరిస్థితి.మారిక కొండపై గల ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలన్న ఆలోచన రావడం మంచిదేగాని అందుకు అవసరమైన అనుమతులు రాబట్టకుండానే నిధులు మంజూరు చేయించడం నేతల అవివేకమేనని చెప్పక తప్పదు. వివరాల్లోకి వెళితే... 2004 నుంచి 2009 వరకు శృంగవరపుకోట ఎమ్మెల్యేగా ఉన్న గిరిజన నేత కుంభా రవిబాబు మారిక గ్రామానికి రోడ్డు నిర్మించి గిరిజనాభ్యుధయానికి బాటలు వేయాలన్న సంకల్పంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఈ రోడ్డు నిర్మాణానికి 2012 - 13లో రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేశారు. కరకవలస నుంచి మారిక వలస 10 కిలోమీటర్ల దూరం కాగా 8 కిలో మీటర్ల మేర అటవీ శాఖ పరిధిలో ఉంది. రోడ్డు నిర్మాణానికి ముందుగానే అటవీశాఖ అనుమతులు పొంది నిధులు మంజూరు చేయాల్సిన పాలకులు అనాలోచితంగా ముందుగానే నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున కరకవలస గ్రామం నుంచి మారిక కొండ ముఖద్వారం వరకు తారు రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేశారు. తారు రోడ్డుతో పాటు రక్షణ గోడలు, తూములు నిర్మాణానికి సుమారు కోటిన్న ఖర్చు కాగా ఇంకా మూడున్నర కోట్ల ఎంపిజిఎస్‌వై నిధులు ఖర్చు కాకుండా ఉండిపోయాయి. అప్పటి నుంచి నేటి వరకు అటవీశాఖ అనుమతులు రాక రోడ్డుపనులు ముందుకు సాగే అవకాశం లేకుండా పోయింది. మారిక వరకు రోడ్డు నిర్మాణం సాగితే పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా గిరిజనుల పిల్లందరికీ విద్యా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉండేది. దీంతో పలుమార్లు సిఐటియు ఆధ్వర్యంలో మారిక గిరిజనులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి, వంటావార్పు కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.

ఎట్టకేలకు అధికారులు స్పందించి మూడు నెలలు క్రితం అటవీశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. అటవీశాఖ అనుమతులకు కొండపై 5 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. అటవీశాఖ అనుమతులు లభించిన వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

# బయోమెట్రిక్ విధానం పూర్తిస్థాయిలో అమలు చేయండి

## సి.సి.ఎల్.ఏ. అనిల్ చంద్ర పునేఠా

విజయనగరం: రెవెన్యూ శాఖలో పూర్తి స్థాయిలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సిసిఎల్ఏ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బుధవారం ఆయన విజయవాడ నుంచి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. బయోమెట్రిక్, భూ సమస్యలు, ఇళ్ళపంపిణీ, నీటితీరువా వసూళ్ళు, తదితర అంశాలను సమీక్షించారు. ఆర్ధికేతర వినతులను వేగవంతంగా పరిష్కరించాలని, ఆర్థిక సమస్యలకు సంబంధించిన అంశాలను పరిశీలించి పరిష్కారానికి తగిన ప్రతి పాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలక్టర్ శ్రీకేష్ లఠ్కర్ మాట్లాడుతూ జిల్లాలో 1552 రెవెన్యూ గ్రామాలున్నాయని ఇంకా 172 రెవెన్యూ గ్రామాలను గుర్తించాల్సివుందని తెలిపారు. ఈ మేరకు గ్రామ రెవెన్యూ అధికారులు మ్యాపింగ్ పనులు చేస్తున్నారని వివరించారు. నీటితీరువా వసూళ్ళపై సమీక్షిస్తూ జిల్లాలో 27 కోట్ల రూపాయలు నీటితీరువా వస్కూ కావలసివుందని కేవలం 19 లక్షలు వసూలైందని వెంటనే తాహసిల్దార్లను అప్రమత్తం చేయాలని అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు.



సిసిఎల్ఏ వీడియో సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ చంద్ర పునేఠా

ఈ కార్యక్రమంలో డి.ఆర్ఓ ఆర్.ఎస్.రాజకుమార్, ఎస్.డి.సి ఆర్.శ్రీలత, సర్వేశాఖ ఏ.డి. బి.ఎల్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంకు కృషి చేయాలి



మాట్లాడుతున్న వెంకటరమణ

నాతవరం : మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం మర్రిపాలెం గ్రామంలో టీడీపీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు మాట్లాడుతూ పార్టీ బలోపేతంకు అందరూ కృషి చేయాలన్నారు. 2019 ఎన్నికల లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎస్సీసెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, నాతవరం మండల యూత్ అధ్యక్షులు వెంకటరమణ, నాతవరం అధ్యక్షులు ఇటంశెట్టి దివానం, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నేడు కొండపాలెంలో జిల్లా స్థాయి గుర్రాల పందాలు

రోలుగుంట : మండలంలోని కొండపాలెంలో పోతురాజుబాబు పండుగ సందర్భంగా 15వ తేదీన జిల్లా స్థాయి గుర్రం పందాలను నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన స్థానాల్లో నిలిచిన ఆశ్వరోధకులకు ఎమ్మెల్యే కేఎస్ఎస్ఎస్.రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గనడానికి ఆసక్తి ఉన్న వారు 9640990978 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## వాణిజ్య పంటల సాగుపై రైతుల ఆసక్తి

మెంటాడ : మండలంలో పలువురు రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలపై ఆసక్తి చూపుతున్నారు. మొక్కజొన్న, అరటి, మిరప, కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తున్నారు. మొక్కజొన్న 250 హెక్టార్లుకు పైగా సాగవుతుంది. మెంటాడ, కొంపంగి, మీసాలపేట, జక్కువ, చింతలవలస, పెద మేడపల్లి, పోరాం గ్రామాల్లో మొక్కజొన్న సాగుతో పాటు మిరప, కాయగూరలు, ఉల్లి పంటలను అధిక విస్తీర్ణంలో పంటలు పండిస్తున్నారు. ఈ ఏడాది క్వింటాలు మొక్కజొన్న రూ,1450 ధర పలకడంతో మొక్కజొన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి తక్కువ, రాబడి ఎక్కువ అంటూ రైతులు చెబుతున్నారు. కూరగాయలు పంటలపై అధిక రాబడి వస్తుందని చెబుతున్నారు.

## రామాలయం పున:నిర్మాణం

బొబ్బిలి : మండలంలోని జగన్నాధపురంలో రామాలయం నిర్మాణం చురుగ్గా జరుగుతుంది. గ్రామంలో పురాతన రామాలయం ఉండడంతో అది శిధిలం కావడం వల్ల గ్రామస్థులు తొలగించి దాని స్థానంలో పునర్నిర్మానానికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు రౌతు రామమూర్తి నాయుడు, తెంటు కృష్ణమూర్తినాయుడు, తెంటు అప్పల నాయుడు, సర్పంచ్ కనిమెరక రమణమూర్తి, ఉరిటి సూర్య నారాయణ, తెంటు రామినాయుడు, తోట తిరుపతి, గ్రామస్తులు సహాయసహకారాలతో రామాలయం చాలా అందంగా నిర్మిణం చేపట్టారు. దాదాపు ఆలయ నిర్మాణం చివరి దాశకు చేరుకుంది. వచ్చే నెల మార్చికి శ్రీరామనవమికి ప్రారంభోత్సవంతో ఉత్సవాలు జరుపుకుంటామని గ్రామస్థులు తెలిపారు. ఆలయం నిర్మాణం పునర్నిర్మాణం చేపట్టడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వైకుంఠనారాయణునికి పంచామృతాభిషేకాలు

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో వైకుంఠ నారాయణునికి పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణునికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు చేశారు.

# అమావాస్య స్నానాలకు పోటెత్తిన భక్తులు

రావికమతం : రెండవ రోజు అమావాస్య స్నానాలకు భక్తులు పోటెత్తడంతో కల్యాణపులోవ ప్రాంతం భక్తులను నిండిపోయింది. బుధవారం వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్నానఘట్టాల వద్ద కూడా సరైన సౌకర్యాలు లేకపోవడంతో భక్తుల అవస్థలు పడ్డారు. అమావాస్య స్నానాలకు బుధవారం సుమారు లక్ష మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు దేవదాయశాఖ అధికారులు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులకు చోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజుబాబు, పెద్దింటమ్మలను దర్శించుకున్న భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# యు.చీడిపాలెం పంచాయతీలో రోడ్డు పనులు ప్రారంభం

కొయ్యూరు : యు.చీడిపాలెం పంచాయతీ శివారు గ్రామాలకు రహదారి పనులు ప్రారంభమయ్యాయి. యు.చీడిపాలెం శివారు రేవులకోట, బిల్లపాలెం, పాలసముద్రం, సంగంవలస, గొందికోట గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని స్థానిక టీడీపీ నాయకులు, యు.చీడిపాలెం సర్పంచ్ చంద్రకళ పాడేరు ఐటిడిఎ పిఒకు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన పిఒ ఆయా గ్రామాల స్థితిగతులపై పలకజీడి వరకు వెళ్లి సమస్యను గుర్తించారు. దీంతో ఉపాధి హామీ పథకం కింద రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్దంచేయమని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా సరిహద్దు నుంచి పలకజీడి దాటే వరకు మూడు కిలో మీటర్లు మేర రోడ్డుకు రూ.1.3కోట్లు, సంగంవలస మీదుగా రేవులకోట, గొందికోట వరకు మరో ఏడు కిలో మీటర్లకు రూ.2.4 కోట్లతో ప్రతిపాదనలు పిఒకు అందజేశారు. దీంతో మెటల్ రోడ్లను ఐటిడిఎ పిఒ రవిపట్టన్‌శెట్టి మంజూరు చేవారు. ప్రస్తుతం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు మంజూరు చేసిన ఐటిడిఎ పిఒకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదాయం మీద వున్న శ్రద్ధ

# అమ్మవారిపై లేని దేవాదాయ శాఖ

విజయనగరం: జిల్లాలోని సాలూరు మున్సిపల్ సమీపంలో గల పారమ్మ కొండపై వేంచేసి వున్న పారమ్మతల్లి దేవాలయానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం వుంది. ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి ప్రతి ఏడాది శివరాత్రి రోజున వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. దీని వలన శివరాత్రి మరియు మారుసటి రోజు ఈ ఆలయానికి భారీ సంఖ్యలో ఆదాయం వస్తుంది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల నుంచి ఎలా ఆదాయం సంపాదించాలి అనే భావం తప్ప అమ్మవారి దర్శనాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించాలి అనే దానిపై కనీసం దేవాదాయ శాఖ అధికారులు చొరవ చూపడం లేదు. దేవాదాయ శాఖకు ఆదాయం ఇచ్చే అమ్మవారికే దిక్కు లేదు ఈ శాఖ అధికారులు ఇంకా భక్తులకు ఏమి సౌకర్యాలు కల్పిస్తారు అని ప్రజలు ఆశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినం నాడు అమ్మవారిదర్శనం కోసం వేల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించి తమ మొక్కులు చెల్లిస్తారు. ఆలయంలోని అమ్మవారిని దర్శనంకి భక్తులు వచ్చినప్పుడు అయిన కనీసం అమ్మవారికి దీపంగాని లైట్లుగానీ దేవాదయ శాఖ ఏర్పాటు చెయ్యలేదు. కనీసం దేవాదాయ శాఖ నుంచి అమ్మవారికి రావాల్సిన వస్త్రములు, పూజా సామాగ్రి కూడా ఇవ్వలేని దీనస్థితిలో దేవాదాయశాఖ వుందని భక్తులు ఆశాఖపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారికి అమ్మవారికిపై వున్న భక్తితో చాలా మంది భక్తులు స్వచ్ఛందంగా అమ్మవారి ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తుంటే దేవాదాయ శాఖ మాత్రం ఆలయ అభివృద్ధిపై శ్రద్ధ చూపడం లేదు. కొండమీద అమ్మవారికి తక్షణం దీపకాంతులు ఏర్పాటు చెయ్యకపోతే ఆశాఖ అధికారులు భక్తుల ఆగ్రహం చవిచూడక తప్పదు.

## శివనామస్మరణతో హోరెత్తిన శివాలయాలు

### పలుచోట్ల అన్న సమారాధనలు

వేపాడ : మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ, బుధవారాల్లో శివనామ స్మరణతో శివాలయాలన్నీ హోరెత్తాయి. మంగళవారం రాత్రంతా భక్తులు ఉపవాసాలు ఆచరించి పలు దేవాలయాల్లో శివ జాగరణ చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయాల వద్ద బారులు తీరి శివుడిని దర్శించుకొని తరిఇంచారు. ఈమేరకు మండలంలోని బానాది బొద్దాం, నల్లబిల్లి, గుడివాడ, వల్లంపూడి, చామలాదేవి అగ్రహాం తదితర గ్రామాల్లో గల శివాలయాల వద్ద భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా మండల కేంద్రం వేపాడలో మంగళ, బుధవారాల్లో పలు చోట్ల అన్న సంతర్పణ ఏర్పాటు చేయగా వేలాది మంది అన్నప్రసాదాలను స్వీకరించారు. అలాగే వేలాది మంది భక్తులు ఎస్.కోటలోని పుణ్యగిరి శివాలయానికి తరలివెళ్లారు.

## కిరోసిన్ పంపిణీకి సిద్ధం

విజయనగరం: జిల్లాలో గ్యాస్‌కనక్షన్లులేని వారు, తాటాకు పూరిగుడెసల్లో నివాసముంటున్న 25వేల593 తెల్ల రేషన్ కార్డు వినియోగదారులకు ఫిబ్రవరి నెలకు ఒక్కోకుటుంబానికి 2 లీటర్ల కిరోసిన్ పంపిణీ చేయవలసిందిగా పౌర సరఫర శాఖ కమిషనర్ ఆదేవాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాకు 51, 186 లీటర్ల కిరోసిన్ సరఫరా అయింది. దీనిని ఈ నెల 18వ తేదీలోగా పంపిణీ చేయాలని ఆదేశించారు.

# ఉన్నట్టా..మరి లేనట్టా?

## కొత్తపల్లిపై క్లారిటీ కొదవ



అరుకు ఎం.పి. కొత్తపల్లి గీత

విజయనగరం : కొత్తపల్లి గీత... గడచిన సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ జిల్లా అరకు లోక్ సభ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి ఫస్ట్ టైం ఎంపీగా ఎన్నికైన మహిళా నేత. అయితే 2014 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ అధికారంలోకి రాకపోయే సరికి ప్లేట్ పిరాయించేసిన గీత టీడీపీకి దగ్గరగా జరిగారు. అయితే ఇప్పటిదాకా టీడీపీలో చేరినట్లుగా ఎక్కడ కూడా ప్రకటన చేయకుండా చాలా జాగ్రత్తగానే మెయింటైన్ చేసుకుంటూ వస్తున్న గీత ఇప్పుడు దాదాపుగా యూటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తున్నారు. మొన్న కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులేమీ లేని నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై టీడీపీ ఒంటికాలిపై లేచిన వైనంపై రంగంలోకి దిగేసిన కొత్తపల్లి గీత తనదైన స్టైల్లో వైసీపీతో పాటుగా టీడీపీని ఉతికి ఆరేశారనే చెప్పాలి. మొత్తంగా వైసీపీ తరపున ఎంపీగా గెలిచిన గీత టీడీపీకి దగ్గరగా జరిగి కూడా ఆ పార్టీలో చేరకుండా ఇప్పుడు కొత్తగా బీజేపీ పంచన చేరిపోతున్నట్లుగా వార్తా కథనాలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ఏపీకి న్యాయం అన్యాయంపై బీజేపీ టీడీపీ మధ్య మాటల యుద్ధం జరుగుతుంటే దానిలోకి కూడా ఎంట్రీ ఇచ్చిని గీత టీడీపీని కోలుకోలేని దెబ్బ కొట్టేశారని చెప్పక తప్పదు. అసలు ఏపీకి న్యాయం చేయమని కేంద్రాన్ని ఏం అడగాలో కూడా టీడీపీకి అర్థం కావడం లేదన్న మాట వినిపించిన గీత టీడీపీకి పెద్ద షాకే ఇచ్చారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధుల విషయంలో టీడీపీకి స్పష్టత లేదని ఆమె వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా అంతా రాష్ట్రం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఎంత నిధులు వచ్చాయో కేంద్రం నుంచి స్పష్టత రావాల్సి ఉందన్నారు. రాజకీయ అవసరాల కోసం కాకుండా రాష్ట్రం కోసం పోరాడాలని ప్రజల్ని నష్టపరచకుండా నాయకులు వ్యవహరించాలని సూచించారు. రైల్వేజోన్ విశాఖకు రావాలని అది విశాఖ ప్రజల హక్కు అని కూడా ఆమె వ్యాఖ్యానించారు. విజయవాడకు ఎయిమ్స్ రావడం వల్ల ఉత్తరాంధ్రకు నష్టం జరుగుతుందని చెప్పిన గీత అన్ని సంస్థలు విజయవాడ - అమరావతికే వెళ్తున్నాయని ఉత్తరాంధ్రకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల నష్టం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. మొత్తంగా తనదైన శైలి కామెంట్లతో టీడీపీకి పంటి కింద నలుసులాగే గీత వ్యవహరిస్తున్నారని చెప్పక తప్పదేమో.

**ఆమె ఒక ప్రశ్నార్థకం...ప్రజలకు అయోమయం**

అరకు పార్లమెంటు నుంచి తాను ఎంపీగా గెలిచింది మొదలు తాను తన పరిధిలో వున్న ఏ ఒక్క గిరిజన గ్రామానికి కూడా తన నుంచి ఎటువంటి అభివృద్ధి జరగలేదు. అరకు పార్లమెంటరీ పరిధిలో వున్న ఏ ఒక్క గిరిజన గ్రామం గాని వ్యక్తులు గాని తనకు మద్దతు ఇచ్చే విధంగా లేరు. ఎంపీగా ఎన్నుకోబడిన నాటి నుంచి నేటి వరకు తాను ప్రజలలోకి కనీసం 27 శాతం కూడా వెళ్లలేదనే ఆరోపణలు వెళ్లువెత్తుతున్నాయి. అసలు ఇంతకీ తమకంటూ ఒక ఎంపీ వున్నారనే విషయం కూడా చాలామంది ప్రజలు మరచిపోయారు. పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలు ఏ ఒక్క దానికి హాజరైన దాఖలాలు లేవు. ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు సేవ చెయ్యలేని తాను ఎంపీగా ఎందుకు నిల్చున్నట్టు? తాను వార్తలలోకి వచ్చాను అంటే ఏదో ఒక పార్టీని పిటాయించేందుకే వస్తున్నాను తప్ప తాను ప్రజలకు ఏమీ చేస్తున్నాను. తాను ప్రజలకు ఏమీ కావాలో అనేదాని మీద కనీసం దృష్టి సారించిన తనకు ఓట్లు వేసిన ప్రజలకు తాను గుర్తుండేవారు వైకాపా నుంచి ఎంపీగా గెలిచి తనపై వున్న కేసులను కాపాడుకోవటం కోసమే అధికారంలో వున్న తెలుగుదేశం వైపు అడుగులు వెయ్యగా అక్కడ మాకు ఆదరణ దొరకలేదు దానితో నాటి నుంచి నేటి వరకు పత్తా లేకుండా పోయారు ఈ మన అరకు ఎంపీ కొత్తపల్లి గీత మళ్లీ ఇప్పుడు ప్రత్యక్ష హోదా విషయమై వైకాపా, టీడీపీ ఎంపీలు, అందరూ కూడా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూవుంటే కేవలం కేంద్రం మెప్పు పొందటం కొరకు మాత్రమే తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా కేంద్రానికి వత్తాసు పలుకుతూ మాట్లాతున్నారు. అసలు రాష్ట్రంలో ఏమి జరుగుతుందో కూడా తనకు తెలియటం లేదు అంటే తనకు రాష్ట్రం మీద తనకు ఎంతో విలువైన ఓట్లు వేసి గెలిపించిన ప్రజలమీద ఎంత ప్రేమ వుందో ప్రజల కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. ఇటీవల ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎంపీ గీతా మాట్లాడుతూ తాను ఇండిపెంటెంట్‌గా వున్నాను. ప్రత్యేక హోదాకోసం మన ఎంపీలు చేస్తున్న పోరాటం వలన ఆంధ్ర రాష్ట్రం అపహాస్యం పాలవుతుందని, తానకు చాలా బాధకలుగుతుందని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన హక్కుల కోసం ఎంపీలు పోరాటం చెయ్యటం అపహాస్యం అయితే మరీ ఏమీ చేస్తే రాష్ట్రానికి హోదా మరియు హక్కులు పొందావు తానే చెప్పాలి అని ప్రజలు ఎంపీ మాటలను వ్యతిరేకిస్తూ ఎంపీపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే ఛానెల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాను ఎమి అడిగిన తిరిగి రిప్లై రావటం లేదు. కానీ కేంద్రం నుంచి రిప్లై వస్తుంది దీని అంతటికీ రాష్ట్రం నుంచి తనకు సమాధానాలు రావాలి. కేంద్రం నుంచి ఎంత నిధులు వస్తున్నాయో కూడా తనకు తెలియదు అని ఆమె చెబుతున్నారు. మరి తాను ఇన్నాళ్ళు ఎందుకు ఈ విషయం ప్రజలలోకి తీసుకు వెళ్ళకుండా మౌనం వహించారు. తాను తన తప్పు లేదా. ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరుగుతుంది అన్నప్పుడు తాను ఇన్నాళ్ళు ఎందుకు మౌనం వహించారు. ఎంపీ తన పార్లమెంటరీలో వున్న ప్రజలపై తనకు గెలిపించిన గిరిజనులపై కనీసం స్పందన లేదు. ఐటిడిఎ నియోజకవర్గ మున్సిపాలిటీలలో జరిగే సమావేశాలకు కూడా తాను హాజరయ్యే దాఖలాలు లేవు. ప్రస్తుతం చాలా మంది గిరిజనులు అరకు పార్లమెంటు ప్రజలు తనను ఎంపీగా గెలిపించినందుకు బాధపడుతున్నారు. భవిష్యత్తులో తనను తమ గ్రామాలలో నియోజకవర్గాలలో అడుగుపెట్టనిచ్చేది లేదు అని, తన మూలాన బాధపడుతున్నా గిరిజనులు అసంతృప్తి వ్యక్తం చేందుతున్నారు. కొమర వివాదంపై అటు ఒరిస్సా నాయకులు అధికారులు అందరూ చురుగా వుంటే ఎంపీ గీత మాత్రం దాని వూసే లేదు. ఏజన్సీలోని మరణాలపై, రహదారి, త్రాగునీరు, అనేక సమస్యలు తనకు కనిపించడం లేదు అని ప్రజలు ఎంపీపై తీవ్ర అసంతృప్తితో వున్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
హోటల్ ఆరిటాకు వాలిటి
సెంట్రల్ ఏసీ
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్, ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# కనకదుర్గమ్మకు మంత్రి మల్లాడి పూజలు



యానాం : విజయవాడలోని ఇంద్రకీలాద్రి కొండప శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామిని, దుర్గమ్మను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారు జామున ఎర్రా గార్డెన్స్ నుండి బయలుదేరిన ఆయన స్థానిక కొత్తపేట రామాలయంలో కొదండరామ ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడ నుండి నేరుగా విజయవాడ చేరుకున్నారు. ఇంద్ర కీలాద్రి కొండపై కనకదుర్గమ్మ, మల్లేశ్వర స్వామికి వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుండి బయలుదేరి న్యూఢిల్లి వెళ్ళారు. యానాం అభివృద్ధి పనులకు నిధుల విడుదలకై వివిధ కేంద్ర మంత్రులను ఉన్నతాధికారులను సమావేశమై చర్చించనున్నారు.

# సముద్రస్నానాలు చేస్తున్న భక్తులు



భీమునిపట్నం : మహాశివరాత్రి సందర్భంగా జాగరణ చేసిన భక్తులు బుధవారం భీమిలి బీచ్ లో స్నానాలు చేసారు. స్థానిక ఎంపిపి యరబాల కృష్ణవేణి శివరాత్రి జాగరణ చేసి బుధవారం ఉదయం సముద్రంలో స్నానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివరాత్రి జాగరణ చేసిన మరుసటి రోజు న సముద్రంకు వచ్చి స్నానమాచరరించి శివ దర్శనం చేస్తే మంచిదని ఆమె అన్నారు. దూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు స్నానమాచరించడానికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఈ బీచ్ లోబారికేడ్లు, తాత్కాలిక గుడారాలు తాగునీటి వసతి ఏర్పాటు చేసారు. ముందుగా స్థానిక జోనల్ కమీషనర్ బి.సన్యాసినాయుడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. సముద్ర స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులు సముద్రం లోపలికి వెళ్ళకుండా వుండెందుకు చర్యలు చేపెట్టారు వాళ్ళకోసం గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు జ్యోతిష్యశ్రీ గాయత్రీ ఉపాసకులు సుసరాపు కామేశ్వర మాధవ శాస్త్రి ఆద్వర్యంలో గోస్తనీ సాగర సంగమం తీరాన ఏర్పాటు చేసిన శివుని విగ్రహానికి నిన్న రాత్రి 10గంటల 11నిముషాలుకు వల్మీక మృత్తికతో తయారు చేసిన మహా కైలాసప్రస్థారంనకు144 ద్రవ్యాలతో చేసినవి,రాత్రి 12 గంటల11నిముషాలకు లింగోద్భవ సమయ మందు స్వామి వారికి స్వేతతండులతో అభిషేకములు నిర్వహించారు.

సముద్ర స్నానాలు ఆచరించిన భక్తులందరూ శివుని విగ్రహనికి భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించు కున్నారు. అదే విధంగా సి.ఐ బాల సూర్యారావు స్నానం ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగు కుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలమూరు మండల పరిధిలోని 16వ జాతీయ రహదారిపై 5 గ్రామాల కూడలిలో ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలులో భాగంగా ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసారు. జిల్లా ఎస్.పి. విశాల్‌గున్ని సూచనలు మేరకు ఎస్.ఐ. పి.దొరరాజు, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు సహకారంతో ఒక్కొక్కటి రూ. 7100/-లు విలువైన ఎల్ఇడి ఫోకస్ దీపాలు వేసారు.

## కేథలిక్ చర్చిలో ప్రార్ధనలు

యానాం : శతాబ్దాల చరిత్రకల్గిన కేథలిక్ చర్చి, బాలయేసు చర్చిలో వేలాదిమంది క్రైస్తువులు ప్రార్ధనలు నిర్వహించారు. బుధవారం ఉదయం క్రైస్తవ సోదరులు వేలాదిగా తరలివచ్చి చెర్చి ఫాదర్ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పార్ధన నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వుత్తులు వెలిగించి దైవార్ధనంలో ఉపవాస ప్రార్ధనలు నిర్వహించారు. యానాం పరిసర ప్రాంతాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## మహిళలలో సంఘ చైతన్యమే లక్ష్యం

తాళ్లరేవు : ప్రతి మహిళా సంఘ చైతన్యం పెంచుకొని సమాజ సేవ చేసేందుకు ముందుకు వచ్చేలా చేయడమే లక్ష్యమని వాసవిక్లబ్ ఇంటర్ నేషనల్ జోనల్ చైర్మన్ రజనీ అన్నారు. మండలంలోని తాళ్లరేవు వాసవిక్లబ్ కపుల్స్ ఇ యూత్ వాసవీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్‌లో మహిళలు భాగస్వామ్యం మరింత పెంచెందుకు విద్యా, వైద్యం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. సతీష్, జి. శరితా, కె. శ్రీనివాసు, జి. శ్రీనివాసురావు, జి. సుభాష్, జి సీతా, కె చిన్నా, ఎం. లక్ష్మీనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి కలెక్టర్, డిఐజికి బదిలి

యానాం : పుదుచ్చేరి కలెక్టర్ సత్యేంద్ర సింగ్ ధర్మవత్ డిఐజి ఆఫ్ పోలీస్ రాజీవ్ రంజన్‌లకు ఢిల్లీకి బదిలీచేస్తూ కేంద్ర హెూంశాఖ ఆదేశాలు జారీచేసింది. ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో 18 మంది ఐఎఎస్ అధికారులను కొంతమంది ఐపిఎస్‌లను బదిలీచేసింది. దీంతో పుదుచ్చేరి ఐఎఎస్‌లు, హెచ్‌పిఎస్ స్రాన్ దినేష్ సింగ్, ప్రశాంత్ కుమార్ ఫరీదా, ఐపిఎస్‌లు సురేంద్రసింగ్ యాదవ్, రాహుల్ అల్వాల్, ఆకాంక్షయాదవ్‌ల బదిలీపై రానున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని క్లీనర్ మృతి

పెద్దాపురం : పెద్దాపురం పట్టణ పరిధి ఎంటిఆర్ కాలనీ ప్రాంతంలో మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ క్లీనరు కె. ఫణికృష్ణ (26) మరణించాడు. పెద్దాపురం ఎస్ఐ కృష్ణభగవాన్ తెలిపిన వివరాల ప్రకారం జగ్గం పేటకు చెందిన లారీ క్లీనరు విధులు ముగించుకొని స్వగ్రామానికి వెళ్ళడానికి రోడ్డుపై నిలబడగ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతను అక్కడిక్కడే మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## చంద్రన్నభీమా అందజేత

భీమునిపట్నం : తగరపువలస స్థానిక 5,6,9 వార్డుల లో చంద్రన్న భీమా పరిహారం ఒకొక్కరికి రూ.5000 పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పలరమేష్ అందించారు. 5,6,9 వవార్డుల లో మృతి చెందిన జామి రాము, ఆలేటి శ్రీను కుటుంబాలకు రూ. 30,000 పరిహారం కాగా, సిమ్మా మణి కుటుంబానికి రూ. 2 లక్షల పరిహారం కాగా ఒకొక్కరికి ముందుగా రూ.5000 పరిహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇంటి యజమాని మృతి చెందితే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండేవారనీ ఇప్పుడు ఆ కుటుంబానికి చంద్రన్నభీమా ఆసరాగా ఉన్నదనీ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిలకా నర్సింగరావు,కొప్పల కృష్ణ, సరగడ నర్సింగరావు,పిట్టా కృష్ణ, జీన్స్ రామారావు, సురేష్, కోసూరి వెంకటేష్, భీమామిత్ర వెంకటలక్ష్మి,చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## 17, 18 తేదీలలో "మహా జాబ్ మేళా"

ఆలమూరు : ఈ నెల 17, 18 తేదీలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కోరంగి కైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మహా జాబ్ మేళా జరుగుతుందని తహశీల్దార్ కె.పద్మావతి తెలిపారు. ఈ మేళాలో టెక్నికల్, నాన్ టెక్నికల్ కేటగిరిలో 10వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యూయేషన్ వరకు చదువుకున్న యువతకు వివిధ సంస్థలలో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్ధులకు బహుమతులు



యానాం : తమిళనాడు రాష్ట్రంలోని కొయ్యంబత్తురులో నిర్వహించిన లైపై పోటీలలో పాలిటెక్నిక్ విద్యార్ధులు బహుమతులు గెలుచుకున్నారు. ఈ నెల 10వ తేదీన జరిగిన పోటీలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యార్ధులు పాల్గొని బహుమతులు గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సోజన్ తెలిపారు. ఈ పోటీలో పి. కిషోర్‌కుమార్, కె. శ్రీరామ్ ప్రథమ బహుమతులు గెలుచుకున్నారన్నారు. ఈ విద్యార్థులను పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు సత్కరించి, అభినందించారు.

# రామచంద్రరావు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు



ఆలమూరు : మండల పరిధి జొన్నాడ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వంటిపల్లి రామచంద్రరావు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం రామచంద్రరావు కుటుంబ సభ్యులను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, శాసన మండలి సభ్యులు ఎమ్.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), బండారు సత్తిబాబు, జొన్నాడ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి తదితరులు పరామర్శించారు.

## ట్రాక్టర్లుకు ఇసుక ఎగుమతి చేయనంటున్న జట్టుకూలీలు



ఆలమూరు : మండల పరిధి జొన్నాడ ఇసుక ర్యాంపులో బుధవారం ట్రాక్టర్లుపై ఇసుక ఎగుమతి చేయమని నిరాకరించారు. వివరాలలోకి వెళితే మండల పరిధి సంధిపూడి గ్రామ సర్పంచ్ యెరుబండి నాగమణి భర్త బుజ్జి ఇసుకను తీసుకురావడానికి ట్రాక్టరు తీసుకుని వెళితే అక్కడ వున్న జొన్నాడకు చెందిన రెండు జట్లు కూలీలు ట్రాక్టరుపై ఎగుమతి చేయడానికి సమయం ఎక్కువ పడుతుందని కూలీ గిట్టుబాటు వుండుటలేదని, అందుచే ట్రాక్టర్లుకు ఎగుమతి చేయలేమని నిరాకరించారు. దీంతో బుజ్జి ఆధ్వర్యంలో ట్రాక్టరు డ్రైవర్లు ఆందోళనకు దిగారు. దీంతో ఇసుక ర్యాంపు అధికారులు విఆర్వో వెంకటేశ్వరరావు త్రిసభ్య కమిటీకి తెలియజేయడంతో త్రిసభ్య కమిటీ సభ్యులు తహశీల్దార్ కె.పద్మావతి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎస్.ఐ. పి.దొరరాజులు సంఘటనా స్థలానికి చేరుకుని జట్టుకూలీలలో చర్చలు జరిపారు. అయితే మండలపరిధిలో ట్రాక్టర్లుపై ఎగుమతికి వేరే జట్టు కూలీలను తెచ్చుకుని ఇసుకను ఎగుమతి చేసుకోమని ఆందోళనకారులుకు తెలపడంతో సంధిపూడి, పినపళ్ల జట్టుకూలీలను తీసుకువచ్చి ఎగుమతి చేసుకోవడంతో సమస్య పరిష్కారమైంది.

# శ్రీరాం ప్రాపర్టీస్ బాధితులకు న్యాయం చేస్తాం

## • అవసరం అయితే సిఎం దృష్టికి తీసుకువెళ్తాం • శ్రీరాం ప్రాపర్టీస్ ఎండితో మాట్లాడిన మంత్రి గంటా




శ్రీరాం ప్రాపర్టీస్ సిఇఓ బాలాజీ తో మాట్లాడుతున్న మంత్రి గంటా

విశాఖసిటి : నగరంలో బహుళంతుస్తుల పేరుతో సుమారు 80 ఎకరాలలో శ్రీరాం ప్రాపర్టీస్ పేరుతో నిర్మిస్తున్న ప్లాట్‌ల అప్పగింతల విషయంలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతొందని, ప్లాట్ల కోసం ముందుగా డబ్బులు కట్టి మోసపోయిన శ్రీప్రాపర్టీస్ బాధితులకు పూర్తి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి గంటా బాధితులకు హామీ ఇచ్చారు. శ్రీరాంప్రాపర్టీస్ సలబ్రిటీ టవర్స్ ఎలాటీస్ సంస్థ ప్రతినిధులు బుధవారం మంత్రి గంటాను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని విన్నవించుకున్నారు. పూర్తి విషయం తెలుసుకున్న మంత్రి గంటా తక్షణమే స్పందిస్తు శ్రీరాం ప్రాపర్టీస్ ఎండితో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నగరంలో ఉంటున్న సంస్థ సిఇవో బాలాజీ మంత్రి గంటాను కలిసి వీలైనంత తొందర్లోనే ప్లాట్ల యాజమానులకు న్యాయం చేస్తామని బాలాజీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులతో మంత్రి గంటా మాట్లాడుతూ ప్లాటులకోసం డబ్బులు కట్టి మోసపోయిన వారిఅందరికీ న్యాయం చేస్తామని అవసరమైతే ఈ విషయమై సిఎం చంద్రబాబునాయుడుతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బాధితులకు హామీ ఇచ్చారు.

**ప్రత్యేక అధికారిని నియమించాలి**

**ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**

శ్రీరాం ప్రాపర్టీస్ యాజమాన్యం మధ్యతరగతి కుటుంబీకుల నుంచి సుమారు రూ. 250 కోట్లు అడ్వాన్సుగా తీసుకొని ఇప్పుడు ప్లాట్ల కేటాయింపు విషయంలో మొండిచేయి చూపించడం అన్యాయం అని ఈ ప్రాపర్టీస్‌పై ఒక ప్రత్యేక అధికారిని ప్రభుత్వం నియమించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు. శ్రీరాం ప్రాపర్టీస్ బాధితుల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్‌కు కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ శ్రీరాంప్రాపర్టీస్ యాజమాన్యం శ్రీరాం చిట్స్, ఫైనాన్స్, ప్రాపర్టీస్ ఒకే రకమైనవని చెబుతున్నారని బాధితులలో చాలావరకు ఎన్ఆర్ఐలు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి న్యాయం జరగకుంటే భవిష్యత్‌లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకడుగు వేస్తారని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఏదిఏమైనా బాధితులకు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అంధిస్తామని బాధితులకు ఆయన హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంప్రాపర్టీస్ బాధితుల సంఘం అధ్యక్షుడు బి. రమేష్ మాట్లాడుతూ ప్రాపర్టీస్ వారి అగ్రిమెంట్ ప్రకారం 2018 డిసెంబర్ నాటికి ప్లాట్స్ బుక్‌చేసుకున్న యాజమానులందరికీ ప్లాట్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యజమానులకు నమ్మకం కల్గించేవిధంగా ఎస్క్రో వంటి జాయింట్ అకౌంట్ ప్రారంభించి ఎప్పటికప్పుడు ఫండు నిల్వఉంచాలన్నారు. వెంచర్ ప్రారంభించిన 2014లో ప్లాట్లు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో కష్టమర్లకు జరిగిన నష్టాన్ని శ్రీరాం యాజమాన్యమే భరించాలని రమేష్ కోరారు. బ్యాంక్‌లో తీసుకున్న రుణాలకు వడ్డీ, బాధితులు అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారనీ ఫుల్ అండ్ ఫైనల్ పేమెంట్ చేసిన లబ్ధిదారులందరికీ ప్రత్యామ్నయంగా శ్రీరాం యాజమాన్యమే ఆశ్రయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర వర్మ, వెంకటరమణమూర్తి, విజయ్‌శేఖర్, జగదీశ్, పిఆర్‌పి రాజు, ప్రభావతి, సత్యనారాయణ, కెసిబి రావు, ఆనందరావు, మురళీ, సుభద్ర, టివి సాయి మరియు అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు




బాధితులకు న్యాయం చేయాలని మిడియాతో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు రమేష్



ఎం.పి. హరిబాబుకు వినతి పత్రం సమర్పిస్తున్న బడా రమేష్ తదితరులు

# ఇది నా లవ్‌స్టోరి రివ్యూ

## చిత్రభాను



ప్రేమికుల రోజు... ప్రేమకథా చిత్రం... లవర్‌బోయ్ ఇమేజ్ ఉన్న కథానాయకుడు. ఇంతకు మించిన కాంబినేషన్ ఇంకేం ఉంటుంది? ఒకప్పుడు వరుసగా ప్రేమకథా చిత్రాలు చేసి లవర్‌బోయ్ అనిపించుకొన్న తరుణ్ విజయం అందుకొని చాలా కాలమైంది. మధ్యలో సుదీర్ఘమైన విరామం వచ్చింది. కానీ, ఆయన తనకున్న ఇమేజ్‌ని ద ృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టుగానే మరోసారి ప్రేమకథని ఎంచుకొని %--%ఇది నా లవ్‌స్టోరీ%--% చేశాడు. ప్రేమికులంతా పండుగ జరుపుకొంటున్న వేళ విడుదలైన ఆ ప్రేమకథా చిత్రం ఎలా ఉంది? అందులో తరుణ్ ఎలా ఒదిగిపోయాడు?

కథేంటంటే: అభిరామ్(తరుణ్) ఓ యాడ్ ఫిల్మ్ మేకర్. తన చెల్లెలి కోరిక మేరకు ఆమె ప్రేమించిన అబ్బాయి అరవింద్ కోసమని అరకు వెళ్తాడు. దారి మధ్యలోనే ఒక అందమైన అమ్మాయిని చూసి.. మనసు పారేసుకుంటాడు. అరవింద్ ఇంటికి వెళ్లగానే అక్కడ అంతకుముందు దారిలో చూసిన ఆ అందమైన అమ్మాయి కనిపిస్తుంది. అన్నయ్య వాళ్లు బయటకు వెళ్లారని తను అరవింద్ చెల్లెలు శ్రుతి(ఒవియా) అని పరిచయం చేసుకుంటుంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇద్దరూ ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకుంటారు. ఇద్దరి జీవితాల్లో ప్రేమ చేసిన గాయం గురించి చెప్పుకొంటారు. ఆ తర్వాత ఒకరినొకరు ఇష్టపడతారు. అంతలోనే శ్రుతి పోలీసులకు ఫోన్ చేసి అభిరామ్‌ను అరెస్టు చేయిస్తుంది. అలా ఎందుకు చేసింది? అభిరామ్ చేసిన తప్పేంటి? శ్రుతి నిజంగా అరవింద్ చెల్లెలేనా? ఇందులో అభియన అనే అమ్మాయి కథేంటి? తదితర విషయాలను తెరపై చూడాల్సిందే!

ఎలా ఉందంటే: కన్నడలో విజయవంతమైన 'సింపుల్ ఆగి ఒందు లవ్‌స్టోరీ'కి రీమేక్‌గా తెరకెక్కిన చిత్రమిది. మూడు కోణాల్లో ఓ ప్రేమకథతో దీనిని రూపొందించారు. ప్రేమకథలకు మంచి ఫీల్‌తో పాటు నాయకనాయికల మధ్య కెమిస్ట్రీ ముఖ్యం. కానీ, దర్శకులు ఆ విషయాన్ని మర్చిపోయి. కేవలం సంభాషణలపైనే ద ృష్టి పెట్టారు. తమ పాండిత్యం ప్రదర్శించుకోవడానికే అన్నట్లు అయిన దానికీ, కాని దానికీ పాత్రలతో పేజీల కొద్దీ సంభాషణలు పలికిస్తూ సినిమాను పక్కదారి పట్టించారు. ఆ సంభాషణలు కూడా సిల్లీగా అనిపిస్తాయి. 'కుక్క బిస్కెట్లలో కుక్క ఉండదు గానీ, క్రీమ్ బిస్కెట్లలో క్రీమ్ ఉంటుంది', 'హారన్ కొడితే సైడ్ వస్తుంది.. స్మైల్ ఇస్తే లిఫ్ట్ వస్తుంది.' తరహా సంభాషణలు అలా వచ్చి పడిపోతూ ఉంటాయి. కుక్క ఫిలాసఫీ నేపథ్యంలోనే సినిమాలో ఒక ఆరేడు సంభాషణలు వస్తాయంటే ఆ ఉద్ధ ృతి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. తెరపై నాయకనాయికల ప్రేమ కథలు సాగే విధానం కూడా గందరగోళంగా అనిపిస్తాయి.



ప్రథమార్ధంతో పోలిస్తే, ద్వితీయార్ధం కాస్తలో కాస్త ఉపశమన. అయితే పతాక సన్నివేశాలను సాగదీయడంతో సినిమా సంత ృప్తినివ్వదు. తరుణ్-ఓవియా జంట తెరపై అందంగా కనిపించినప్పటికీ వారిద్దరి మధ్య కెమిస్ట్రీని పండించడంలో దర్శకులు తడబడ్డారు. చాలా సన్నివేశాలు సంభాషణల వల్లే సాగదీసినట్లుగా అనిపిస్తాయి. కథ వరకూ చూస్తే అందులో కొత్తదనం



ఉన్నప్పటికీ దాన్ని సరైన రీతిలో తెరపై చూపించలేకపోయారు.

ఎవరెలా చేశారంటే: తరుణ్, ఓవియా పాత్రలే సినిమాలో కీలకం. ఆ ఇద్దరి పాత్రలు మినహా తెరపై ఎప్పుడో గానీ, కొత్త పాత్ర కనిపించదు. నాయకనాయికలు ఇద్దరూ ఆయా పాత్రల్లో ఒదిగిపోయి అందంగా కనిపించారు.


ఇక పాటల్లో మంచు మనోజ్ తన రియల్ లైఫ్ క్యారెక్టర్ హీరోగా తెరపై కనిపిస్తాడు. సాంకేతికంగా సినిమాకు పెద్దగా మార్కులు పడవు. సంగీతం, ఛాయాగ్రహణం విభాగాలు పర్వాలేదనిపిస్తాయి. ఎడిటింగ్ విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు పనిచేశారు. వారికిదే ఇదే తొలి సినిమా. వాళ్ల అనుభవలేమి తెరపై కనపడుతుంది. పలు లేయర్లుగా సాగే ఈ కథను డీల్ చేయడంలో దర్శకులు తడబడ్డారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

# 'సాక్ష్యం' ఫస్ట్ లుక్

బెల్లం కొండ శ్రీనివాస్, క్రేజీ హీరొయిన్ పూజ హెగ్డే జంటగా నటిస్తున్న చిత్రం 'సాక్ష్యం'. డిక్టేటర్ ఫేమ్ శ్రీవాస్ ఈ చిత్రానికి దర్శకుడు. సాయిశ్రీనివాస్ వరుసగా భారీ చిత్రాలు చేస్తున్నా సరైన సక్సెస్ మాత్రం దక్కడం లేదు. సాయి శ్రీనివాస్ ఇప్పటి వరకు సమంత, రకుల్, ప్రగ్య జైస్వాల్ వంటి క్రేజీ హీరోయిన్లతో రొమాన్స్ చేశాడు. పూజా హెగ్డే అయినా ఈ హీరో ఫేట్ మారుస్తుందేమో చూడాలి. వాలంటైన్స్ డే సందర్భంగా సాక్ష్యం ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఫస్ట్ లుక్ లో దర్శకుడు శ్రీనివాస్, పూజ హెగ్డే ఇద్దరిని ఆవిష్కరించాడు. ఘాటు కౌగిలింతతో కనిపిస్తున్నా వీరిద్దరూ కళ్ళలోకి కళ్ళ పెట్టి చూసుకుంటూ లోతైన రొమాన్స్ లో మునిగి తేలుతున్నారు. ఒక్క హిట్ కోసం ఆరాటం ప్రముఖ నిర్మాత బెల్లం కొండ సురేష్ వారసుడిగా శ్రీనివాస్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. వరుసగా శ్రీనివాస్ భారీ చిత్రాలు చేస్తున్నాడు. కానీ విజయం మాత్రం దక్కలేదు. ఈ చిత్రంలో ఎలాగైనా హిట్ కొట్టాలని ఈ యువ హీరో ఆరాటపడుతున్నాడు. వాళ్ళిద్దరి వల్లే కాలేదు బెల్లం కొండ శ్రీనివాస్.. వివి వినాయక్, బోయపాటి శ్రీను వంటి స్టార్ డైరెక్టర్ లతో సినిమాలు చేసాడు. వినాయక్ తో అల్లుడు శీను, బోయపాటి తో జయజనకి నాయక చిత్రాలు చేశాడు. ఈ రెండు చిత్రాలు పర్వాలేదనిపించాయి కానీ మంచి విజయాన్ని మాత్రం దక్కించుకోలేక పోయాయి. టాలీవుడ్ లో పూజా హెగ్డే క్రేజీ హీరోయిన్. డీజే సినిమా తరువాత ఈ భామ రేంజ్ పెరిగింది. డీజేలో తన గ్లామర్ తో పూజా కుర్ర కారు మతి పోగొట్టేసింది. నెగిటివ్ టాక్ వచ్చినా డీజే చిత్రం బయట పడిందంటే అందుకు ప్రధాన కారణం పూజా అందాల ఆరబోత అని చెప్పొచ్చు. భారీ పారితోషకం ఆఫర్ చేయడంతోనే పూజా సాక్ష్యం చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. మరి బెల్లం కొండ వారి అబ్బాయికి ఎలా కలసి వస్తుందో చూడాలి.




# కాస్ట్లీ గిఫ్ట్.. ఎవరికి ఇస్తున్నాడో తెలుసా !



యువ హీరో నాగ శౌర్య వరుస పెట్టి సినిమాలు చేస్తున్నా సరైన విజయం మాత్రం ఊరిస్తూనే వచ్చింది. ఎట్టకేలకు నాగశౌర్య ఛలో చిత్రం ద్వారా మంచి విజయాన్ని దక్కించుకున్నాడు. నాగశౌర్య కెరీర్ లో జ్యో అచ్యుతానంద వంటి మంచి చిత్రాలు ఉన్నాయి. కానీ ఆ చిత్రం నాగ శౌర్యకు సోలో హిట్ కాదు. చలో చిత్రం ద్వారా ఈ యువ హీరో ఎదురుచూపులు ఫలించాయి. తనకు హిట్ ఇచ్చిన దర్శకుడు వెంకీ కుడుములు నాగశౌర్య కాస్ట్లీ గిఫ్ట్ అందించబోతున్నాడనే న్యూస్ టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. నాగ శౌర్య సినిమా సినిమా తన నటనలో పరిణితి కనబరుస్తూ వచ్చాడు. నాగశోర్య నటనలో ఇప్పుడు ఎలాంటి తప్పిదాలు లేవు. కానీ సరైన కథలు ఎంచుకోకపోవడంతో విజయాలు దూరంగా ఉందో వచ్చాయి. కెరీర్ కు బూస్ట్ ఇవ్వని ఆ విజయం శ్రీనివాస్ అవసరాల దర్శత్వంలో నారా రోహిత్, రెజీనా తో కలసి నటించిన చిత్రం మంచి విజయం సాధించింది. కానీ అది మల్టీస్టారర్ ఖాతాలో పడిపోయింది. దీనితో ఆ విజయం వలన శౌర్య కెరీర్ వేగం పుంజుకోలేదు. ఛలోతో సోలో హిట్ ఛలో చిత్రంతో నాగ శౌర్య సాలిడ్ సోలో హిట్ కొట్టాడు. నూతన దర్శకుడు వెంకీ కుడుములు దర్శత్వంలో ఈ చిత్రం వచ్చింది. కామెడీ, రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్ కి కావలసినంత వినోదాన్ని పంచింది. తనకు హిట్ ఇచ్చిన వెంకీ కుడుములు కాస్ట్లీ గిఫ్ట్ ఇవ్వాలని నాగ శౌర్య డిసైడ్ అయ్యాడు. వెంకీ కోసం ఓ ఖరీదైన కారుని బుక్ చేశాడట. త్వరలోనే ఆ కార్ ని వెంకీకి అందివ్వనున్నట్లు తెలుస్తోంది.

# శ్రీయ జోరు తగ్గడం లేదుగా...

మత్తు చూపుల సుందరి శ్రీయ శరన్ హావ సౌత్ లో ఒకటిన్నర దశాబ్దానికి పైగా కొనసాగుతోంది. 2001 లో టాలీవుడ్ లోకి వచ్చిన శ్రీయ ఇప్పటికి కూడా క్రేజీ హీరోయినే. టాలీవుడ్ లోని సీనియర్ హీరోల పాలిట శ్రీయ దేవతలా మారింది. గత ఏడాది శ్రీయ బాలయ్య సరసన రెండు చిత్రాల్లో నటించింది. తాజగా ఈ భామ మరో క్రేజీ అఫర్ ని దక్కించుకోవడం విశేషం. శ్రీయ జోరు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. శ్రీయ మూడు పదుల లేటు వయసులో కూడా కుర్ర హీరోయిన్లతో పోటీ పడుతోందంటే నిజంగా విశేషమే. సాధారణంగా హీరోయిన్ల ఏజ్ పెరిగే కొద్దీ అవకాశాలు సన్నగిల్లుతాయి. శ్రీయకు కూడా గతంలో అవకాశాలు తగ్గాయి. కానీ గత రెండేళ్ల కాలంలో శ్రీయ మళ్ళీ జోరు చూపిస్తోంది. బాలయ్యతో రెండు సినిమాలు గత ఏడాది శ్రీయ ఒక్క బాలయ్య సరసనే రెండు చిత్రాల్లో నటించింది. గౌతమి పుత్ర శాతకర్ణి చిత్రం గత ఏడాది సంక్రాంతికి విడుదల కాగా,ఆ తరువాత పైసా వసూల్ లో కూడా బాలయ్యతో రొమాన్స్ చేసింది. వరుసగా పలకరిస్తున్న ఆఫర్లు శ్రీయ ఇటీవల విదులైన గాయత్రీ చిత్రంలో కేకల పాత్రలో నటించింది. త్వరలో రాబోతున్న వీర భోగ వసంత రాయులు చిత్రంలో నటిస్తోంది. ఇలా శ్రీయకు చెప్పుకోదగ్గ అవకాశాలు పలకరిస్తున్నాయి.

శ్రీయ తాజాగా మరో క్రేజీ అఫర్ పట్టేసింది.దర్శకుడు తేజ, వెంకటేష్ కాంబినేషన్ లో రూపుదిద్దుకోబోతున్న చిత్రంలో హీరోయిన్ గా శ్రీయ ఎంపికైంది. నేనే రాజు నేనే మంత్రి విజయంతో ఉత్సాహంలో ఉన్న తేజ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో శ్రీయ సుభాష్ చంద్రబోస్, గోపాల గోపాల వంటి చిత్రాల్లో వెంకి సరసన నటించింది. ఆ ఫార్ములా బాగానే పని చేసిందిగా శ్రీయ ఇటీవల సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తోంది.



## మూడు మ్యాచ్‌ల్లో ఆడకపోతే ఫామ్ కోల్పోయినట్లేనా!

### విలేకరులపై ఆగ్రహం వ్యక్తం చేసిన రోహిత్ శర్మ



పోర్ట్‌ఎలిజబెత్: ఆతిథ్య దక్షిణాఫ్రికాతో ఆడిన మొదటి నాలుగు వన్డేల్లో రోహిత్ శర్మ స్కోరు 40. పోర్ట్‌ఎలిజబెత్‌లో వన్డేలో 115 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కైవసం చేసుకున్నాడు. మ్యాచ్ అనంతరం రోహిత్ మీడియాతో మాట్లాడుతూ..మూడు మ్యాచుల్లో నేను సరిగా ఆడలేదు. దీన్ని బట్టే నేను ఫామ్ కోల్పోయానని ఎలా అంచనాకు వచ్చేస్తారు?. ఏ ఆటగాడైనా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైతే ఫామ్‌లో లేడని ఎలా అంటారు? అని విలేకరులపై రోహిత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

మొదటి మూడు మ్యాచ్‌ల్లో రాణించలేకపోయా. ఈ విషయాన్ని నేను అంగీకరిస్తా. నెట్స్‌లో బాగానే బ్యాటింగ్ చేసేవాడిని. ప్రతి క్రీడాకారుడు ఏదో ఒక సమయంలో ఇలాంటి సమస్య ఎదుర్కొంటాడు. ఆటలో ఇలాంటివన్ని సహజం. ఇలాంటి సవాళ్లు ఎదురైతేనే మనం ఇంకా ఎక్కువ కష్టపడతాం. నేను కూడా అంతే. ఏ రోజూ కుమిలిపోలేదు. ఒక్క అడుగు వెనక్కి వేసి.. ఇలా ఎందుకు జరుగుతోందని ఆలోచించా. తర్వాతి గేమ్‌లో అలా జరగకుండా జాగ్రత్తగా ఆడాలని నాకు నేనే సర్దిచెప్పుకున్నా అని రోహిత్ తెలిపాడు.

అనంతరం తాను సాధించిన శతకం గురించి మాట్లాడుతూ..ఇప్పుడు నా శతకం పాతదైపోయింది. తదుపరి మ్యాచ్‌పైనే దృష్టి అంతా. వీలైనన్ని ఎక్కువ పరుగులు సాధించి జట్టు స్కోరు పెంచాలి. ఇప్పటికే 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్నాం. 5-1 తేడాతో సిరీస్‌ను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తాం అని రోహిత్ వివరించాడు.

## ప్రపంచంలోనే తొలిసారి.. బిడ్డకు పాలిచ్చిన ట్రాన్స్‌జెండర్!

న్యూయార్క్ : ప్రపంచంలో తొలిసారి జరిగిన వింత ఇది. 30 ఏళ్ల ఓ ట్రాన్స్‌జెండర్ మహిళ తన బిడ్డకు పాలిచ్చింది. ఎలాంటి లింగ మార్పిడి సర్జరీలు చేసుకోకుండానే ఆమె పాలివ్వడం గమనార్హం. ఇలాంటి సర్జరీల వల్ల సదరు వ్యక్తి శరీరంలో హార్మోన్ స్థాయిలో మార్పు రావడంతోపాటు చనుబాలను వృద్ధి చేస్తాయి. తన భాగస్వామి బిడ్డకు పాలివ్వడానికి నిరాకరించడంతో ఆమె మౌంట్ సినాయ్‌లోని సెంటర్ ఫర్ ట్రాన్స్‌జెండర్ మెడిసిన్ అండ్ సర్జరీలోని డాక్టర్లను ఆశ్రయించింది. వాళ్లు బిడ్డ పుట్టడానికి ముందు మూడు నెలల పాటు హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ చేశారు. బిడ్డ పుట్టే సమయానికి ఆమెలో చనుబాల వృద్ధి కనిపించింది. మొదట ఆరు వారాల పాటు అలా పాలిచ్చిన ఆమె.. తర్వాత ఆరు నెలలపాటు కొనసాగించింది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఇచ్చే మందులకు సంబంధించి ఇది చాలా పెద్ద పురోగతి అని ఆమెకు ట్రీట్‌మెంట్ ఇచ్చిన డాక్టర్ టామర్ రీస్మాన్ చెప్పారు.

ఇప్పుడామె కేసును ట్రాన్స్‌జెండర్ హెల్త్ అనే జర్నల్‌లో పబ్లిష్ చేశారు. డూ ఇట్ యువర్‌సెల్ఫ్ హార్మోన్ థెరపీ ద్వారా ట్రాన్స్‌జెండర్ మహిళలు గర్భం దాల్చొచ్చు.. బిడ్డకు జన్మనివ్వొచ్చనడానికి ఈ కేసే నిదర్శనమని రీస్మాన్ అన్నారు.

## తెలంగాణలో మరిన్ని కొత్త పోలీస్ స్టేషన్లు..

సంగారెడ్డి : రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. కోహిర్ లోని ఓంకారేశ్వర ఆలయంలో ఇవాళ నాయిని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ బాగా పని చేయడం వల్లే రాష్ట్రంలో గడిచిన మూడున్నరేళ్ల లో ఒక్క అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదన్నారు.

దేశంలోనే తెలంగాణ పోలీసింగ్ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. జహీరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# విద్యుత్ చార్జీలు పెంచబోము

**● ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి కళా వెంకటరావు**



పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవిష్యత్తులో విధ్యుత్ ఛార్జీలు పెంచబోమని... తిరిగి విద్యుత్ ఛార్జీలు తగ్గించే యోచన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకటరావు అన్నారు. విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఆయన బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సోలార్ విద్యుత్ ప్లాంటును ప్రారంభించారు. అలాగే చినముషిడివాడ, రాంపురం ప్రాంతాలలో విద్యుత్ సబ్ స్టేషన్లలను ప్రారంభించారు. రాంపురం గ్రామంలో గృహ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ మనకు ప్రకృతి నుంచి వస్తున్న సౌరవిద్యుత్ ఉత్పత్తిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సౌర విద్యుత్ ఉపయోగిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గానో ఆర్థిక చేయూత అందిస్తుందన్నారు. రాష్ట్రంలో గడచిన మూడేళ్లలో మన రాష్ట్రంలో ఎ ఒక్క రోజు కరెంటు కట్ చేయలేదన్నారు. ఈ ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. పరిశ్రమలు, రైతులకు కూడ కరెంటు కోత లేకుండా చేస్తున్నామని, అలాగే అభివృద్ధిలో రాష్ట్రం అన్ని రాష్ట్రలు కంటే ముందంజలో ఉందన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుతాన్ని ఆశీర్వదించాలన్నారు. త్వరలో కోర్టు కేసులు పరిష్కరించి సింహాచలం దేవస్థానం భూ సమస్య పరిష్కరిస్తానని మంత్రి కళా వెంకటరావు సింహాచలం ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు అవంతి శ్రీనివాసరావు, పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు శరగడం చినఅప్పలనాయుడు, పీలా శ్రీను, బండారు అప్పలనాయుడు, అవగడ్డ అప్పలనాయుడు, రెడ్డి నారాయణ రావు, మరికొంత మంది నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కగా అమలుచేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం : మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కగా అమలుచేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మోనటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్‌వాడీ పాఠశాలలో తప్పనిసరిగా మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలుచేయాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి అవసరమోన మందులను పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కిచెన్ షెడ్‌ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పౌర సరఫరాల అధికారులు అన్ని పాఠశాలలకు అవసరమేరకు నిత్యావసరాలను అడిగిన వెంటనే పంపిణీ చేయాలన్నారు. నాణ్యమైన కూరగాయలను ఉపయోగించి మంచి పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలన్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ మొత్తం 3862 ఉన్నాయని 208907 మందికి మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతంలో గల 161 ప్రభుత్వ పాఠశాలలకు అక్షయ పాత్ర, ఇస్కాన్ సంస్థలు మధ్యాహ్నం భోజనాన్ని పంపిణీ చేస్తుదన్నారు. 1626 పాఠశాలలకు కిచెన్ షెడ్డులు అవసరమున్నదని నిర్మాణాలు జరుగుచున్నవని అవి వివిద దశలలో ఉన్నాయన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ -2 డా. సిరి, పౌర సరఫరాల శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**నగర ట్రాఫిక్ ఎసిపి కింజరావు ప్రభాకర్**



విశాఖపట్నం : పింఛన్‌దార్లు సమాజానికి ఉపయోగపడే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిం చడం ఎంతో అభినందనీయమని ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా హర్బర్ అండ్ పోర్టు పింఛన్‌దార్లు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన బుధవారం 39వ వార్డు కళింగనగర్‌లో ఉన్న సంఘం కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పించన్‌దార్లుకే కాక ప్రజలకు ఉపయోగపడే విదంగా ఇటువంటి సేవ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. పించన్‌దార్లు సంఘం అధ్యక్షులు చౌధరి అప్పారావు మాట్లాడుతూ ప్రతి నెల సంఘం తరుపున వివిద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఇండస్ హస్పటల్ డాక్టర్లు ఇసిజీ, బిపి, షుగర్ ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను రోగులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ హస్పటల్ డాక్టర్లు కె.శరత్‌బాబు, కె.శ్రీధర్‌బాబు, పప్పల వరహ నరసింహం, 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పివి.సత్యం, ఎన్.అంజనేయులు, సిహెచ్.మాధవస్వామి, డి.కనక రావు, పి. పెంటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ మేనేజర్ ఇంట్లో భారీ చోరీ

కర్నూలు: కర్నూలు నగరంలో దొంగలు పట్టపగలే మరోసారి రెచ్చిపోయారు. గత కొంతకాలంగా నగరంలో పట్టపగలే చోరీలు జరుగుతున్నాయి. ఇప్పుడు మరింత ఎక్కువవుతున్నాయి. వెంకటరమణ కాలనీలోని ఎస్‌బీఐ మేనేజర్ సుగుణ ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు తాళం పగులగొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు. దీంతో బాధితురాలి కర్నూలు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లోని బీరువాలో ఉన్న నగలన్నీ ఎత్తుకెళ్లినట్టు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటి విలువ సుమారు రూ.50లక్షలు ఉంటుందని అంచనా.

## మోదీకి భయపడాల్సిన అవసరం సీఎంకు లేదు : అచ్చెన్న



అమరావతి: ప్రత్యేక హోదాతో కలిగే ప్రయోజనాలను ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఇస్తామంటేనే ఒప్పుకున్నాం..., నరేంద్రమోదీకి భయపడాల్సిన అవసరం చంద్రబాబుకు లేదు... అని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మేం అవినీతికి పాల్పడలేదు... మాపై కేసులు లేవు అని అన్నారు. కేంద్ర బడ్జెట్ బాగుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పొగిడారని, ప్రత్యేక హోదా ఇవ్వకుంటే రాజీనామా చేస్తామని 2016లోనే చెప్పారని, మూడు బడ్జెట్‌లు పూర్తయ్యాయి... రాజీనామాలు చేయలేదని మంత్రి అన్నారు. వైసీపీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్ర హక్కుల కోసం మడమ తిప్పకుండా పోరాటం చేస్తాం అన్నారు. మార్చి 5 తర్వాత ఊహించని నిర్ణయాలు వెలువడతాయని వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్ష పాత్రలను మేమే పోషిస్తున్నామని, అలాగే రాష్ట్రాల హక్కుల కోసం మడమ తిప్పకుండా పోరాటం చేస్తామని, న్యాయం జరగకపోతే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని అచ్చెన్న స్పష్టం చేశారు. జగన్ రాజీనామా ప్రకటనపై స్పందించిన ఆయన, విపక్ష నేత మరో నాటకానికి తెరతీశారని, ప్రతిపక్ష పాత్ర పోషించే సత్తా ఆయనకు లేదని అన్నారు. విశ్వసనీయత లేకుండా ఏ నాయకుడు మనుగడ సాధించలేరని మంత్రి అన్నారు.

## మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం




విశాఖపట్నం : బక్కన్నపాలెం గ్రామా పంచాయతీ పరిధిలో మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. మైక్యూర్ హాస్పిటల్ మరియు బక్కన్నపాలెం గ్రామా పంచాయతీ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిభిరాన్ని బక్కన్నపాలెంగ్రామా పంచాయతీ పెద్దలు పి.వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు వైద్య బృందం 75 మందికి పరీక్షలు నిర్వహించారు. అవరమైన వారికీ ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో బక్కన్నపాలెం గ్రామాపంచాయతీ పెద్దలు అప్పారావు, సన్యాసిరావు, సూర్య నారాయణ, రామలక్ష్మి,వరలక్ష్మి, బక్కన్న పాలెం ప్రజలు పాల్గొన్నారు. మైక్యూర్ వైద్య బృందం బక్కన్నపాలెం ప్రముఖులకు మరియు ప్రజలకి ఎలెక్ట్రోకార్డియోగ్రాఫీ(ఈసిజి), షుగర్, బీపీ, పొడువు మరియు బరువు పరీక్షలు నిర్వహించారు. ప్రజలకిమైక్యూర్ వైద్య బృందం మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలుఅందించారు. పి.వెంకటరమణ మాట్లాడుతూ మైక్యూర్ హాస్పిటల్ వారు ఇలాంటికార్యక్రమం చేపట్టడం హర్షణీయం వ్యక్తం చేసారు. మైక్యూర్ వారికీ బక్కన్నపాలెం ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. మైక్యూర్ హాస్పిటల్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాడని అభినందించారు.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: స్టాక్ మార్కెట్లు నేడు నష్టాలతో ముగిశాయి. గత రెండు వారాల్లో నష్టాలను చవిచూసిన మార్కెట్లు ఈ వారం ప్రారంభంలో పుంజుకునేందుకు ప్రయత్నించాయి. కానీ నేడు మళ్లీ నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 144 పాయింట్లు పడిపోగా, నిఫ్టీ 10,500 పాయింట్ల మార్కును నిలుపుకోగలిగింది. సెన్సెక్స్ 144 పాయింట్ల నష్టంతో 34,155.95 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 38.85 పాయింట్లు నష్టపోయి 10,500.90 పాయింట్లకు చేరింది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11వేల కోట్ల కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు బాగా నష్టపోయాయి. పీఎన్‌బీ షేర్లు దాదాపు పది శాతం పడిపోయాయి. అలహాబాద్ బ్యాంక్, ఓబీసీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనెరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల షేర్లు 5 నుంచి 8శాతం దాకా నష్టాలను చవిచూశాయి. టెక్‌మహీంద్రా, భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, కోల్ ఇండియా, రిలయన్స్ తదితర కంపెనీల షేర్లు లాభపడ్డాయి. ఎస్ బ్యాంకు, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంకు, భారతి ఇన్‌ఫ్రాటెల్, ఓఎన్‌జీసీ తదితర కంపెనీల షేర్లు నష్టాలపాలయ్యాయి.

## చంద్రబాబును కలిసిన వీవీఎస్ లక్ష్మణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ భేటీ అయ్యారు. అమరావతిలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు అంశంపై చర్చించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి కోసం కార్యాచరణను రూపొందించ నున్నట్టు లక్ష్మణ్ తెలిపారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com